# నివాస్ న్యూస్

## తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 302 ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, ప్రకాష్ జాదవ్, శుక్రవారం.21.02.2025 పేజీలు :6 వెల : రూ.4



## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వకవర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875

## నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి


## హిమాలయాలకు వెళుతున్నారా? పవన్‌తో మోదీ సరదా సంభాషణ



ఢిల్లీ/ఆంధ్ర ప్రదేశ్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 20

దిల్లీ ముఖ్యమంత్రిగా రేఖా గుప్తా ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఓ సరదా సన్నివేశం చోటుచేసుకుంది. ప్రధాని మోదీ, జనసేన అధినేత పవన్ కల్యాణ్ సరదాగా మాట్లాడుకున్నారు. ఏపీ డిప్యూటీ సీఎం ఆహార్యాన్ని చూసిన మోదీ హిమాలయాలకు వెళుతున్నారా పవన్.? అని ప్రశ్నించారు. ఎన్డీయే నేతలంతా చిరునవ్వులు చిందిస్తున్న దృశ్యాలు వైరల్ అవుతున్నాయి.

## ఢిల్లీ ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన రేఖా గుప్తా.



ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 20

రేఖా గుప్తాతో ప్రమాణస్వీకారం చేయించిన లెఫ్టినెంట్ గవర్నర్. సీఎం ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరైన ప్రధాని మోదీ, అమిత్ షా, చంద్రబాబు, పవన్.

## మార్చి 1 నుంచి తెలంగాణ అసెంబ్లీ ప్రత్యేక సమావేశాలు ఐదు రోజుల పాటు



నివాస్ న్యూస్ ప్రతినిధి

అసెంబ్లీ సమావేశాలు ఎస్ సి.వర్గీకరణ, బీసీ రిజర్వేషన్లపై. సభలో మూడు బిల్లులు ప్రవేశపెట్టనున్న ప్రభుత్వం బీసీలకు రాజకీయ, విద్య, ఉపాధి రంగాల్లో. 42% రిజర్వేషన్లపై బిల్లులుప్రవేశపెట్టనున్న సర్కార్ సభలో చర్చ నిర్వహించి బిల్లులకు చట్టబద్ధత మార్చి 10 నుంచి పార్లమెంట్ సమావేశాలు అదే రోజు ఢిల్లీకి వెళ్లనున్న సీఎం రేవంత్‌రెడ్డి బీసీ రిజర్వేషన్లకు కేంద్రం మద్దతు కోరనున్న రేవంత్ కేంద్రం ఆమోదం తెలపకపోతే పోరాటం చేసే యోచన అఖిలపక్ష నేతలను ఢిల్లీ తీసుకెళ్లే యోచనలో ప్రభుత్వం త్వరలో అన్ని పార్టీలకు లేఖలు రాయనున్న సీఎం రేవంత్ మార్చి మూడో వారంలో టీజీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు.

## నాంపల్లి కోర్టుకు హాజరైన సీఎం రేవంత్

హైదరాబాద్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి20

హైదరాబాద్: హైదరాబాద్‌లోని నాంపల్లి ప్రజాప్రతినిధుల కోర్టుకు సీఎం రేవంత్‌రెడ్డి హాజరయ్యారు. ఎన్నికల ప్రచార సమయంలో రేవంత్‌రెడ్డిపై నల్గొండ టూటౌన్ పోలీస్ స్టేషన్‌లో, బేగంబజార్ పీఎస్‌లో, మెదక్ జిల్లా కౌడిపల్లి పీఎస్ పరిధిలో మొత్తం మూడు కేసులు నమోదయ్యాయి. ఈ కేసుల విచారణ నిమిత్తం ఆయన కోర్టుకు హాజరయ్యారు. రేవంత్‌రెడ్డి ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు..బీఆర్ఎస్ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా కేసులు నమోదు చేసిందని టీపీసీసీ లీగల్‌సెల్ వైస్ ఛైర్మన్ తిరుపతి వర్మ వెల్లడించారు. తదుపరి విచారణను కోర్టు మార్చి 23కి వాయిదా వేసింది.

## ఢిల్లీ వెళ్లిన ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్



ఢిల్లీ/ఆంధ్ర ప్రదేశ్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 20

కేంద్ర జలవనరుల శాఖామంత్రి చంద్రకాంత్ రఘునాథ్ పాటిల్ ని కలిశారు. చంద్రబాబుగారు ఆయనకు శాలువా కప్పి సత్కరించి, జ్ఞాపికను బహుకరించారు. అనంతరం ఏపీలో జల్ జీవన్ మిషన్, సాగునీటి నిర్వహణ, సాగునీటి ప్రాజెక్టులు తదితర అంశాలపై చర్చించారు.

## ఏఐజీ హాస్పిటల్‌కు మాజీ సీఎం కేసీఆర్



హైదరాబాద్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి20

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ గచ్చిబౌలిలోని ఏఐజీ దవా ఖానకు వెళ్లారు. సాధారణ వైద్య పరీక్షల నిమిత్తం హాస్పిటల్‌కు చేరుకున్నట్లు పార్టీ వర్గాలు వెల్లడించా యి. వైద్య పరీక్షల అనంతరం ఆయన తిరిగి ఇంటికి చేరుకోనున్నారు. కాగా, బుధవారం పార్టీ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన విస్తృత స్థాయి సమావేశానికి కేసీఆర్, హాజరయ్యారు. రాకరాక బయటకు వచ్చిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్,ను చూడటానికి తెలంగాణ భవన్‌కు పెద్ద సంఖ్యలో యువత తరలివచ్చింది. చాలారోజుల తర్వాత కేసీఆర్ తెలంగాణ భవన్‌కు రావడంతో ఆయనను చూడాలని, ఆయనతో సెల్ఫీ దిగాలనే ఉత్సాహం తో యవకులు తరలివచ్చా రు. మధ్యాహ్నం ఒంటి గంటకు కేసీఆర్ వస్తారని షెడ్యూల్ ప్రకటించిన ప్పటి కీ, ఉదయం 10గంటల నుంచే యువకులు గేట్ల వద్ద పడిగాపులు కాశారు.

## తెలంగాణ ఎన్ డి ఏ లో చంద్రబాబు లేడుగా !

హైదరాబాద్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 20




ఎన్డీఏ రూపంలో చంద్రబాబు మళ్లీ తెలంగాణలోకి వస్తున్నారని కేసీఆర్ విస్తృత కార్యవర్గ సమావేశంలో వ్యాఖ్యలు చేసినట్లుగా బీఆర్ఎస్ వర్గాలు చెబుతున్నాయి. అయితే కేసీఆర్ పూర్తిగా పొలిటికల్ అప్ డేట్స్ ఫాలో అవడం మర్చిపోయారా లేకపోతే.. గుడ్డిగా చంద్రబాబును టార్గెట్ చేస్తే బీఆర్ఎస్‌కు మళ్లీ ఊపిరి ఊదుకోవచ్చు అనుకున్నారా అన్నది చాలా మందికి అర్థం కావడం లేదు. ఎందుకంటే ఎన్డీఏ ఏపీలో ఉంది కానీ.. తెలంగాణలో ఉందని ఎవరూ చెప్పడం లేదు. ప్రస్తుతం తెలంగాణలో బీజేపీ ఒంటరి పోరు చేస్తోంది. తమకు ఏ పార్టీతో కూడా పొత్తుల్లేవని ఆ పార్టీ నేతలు ప్రకటించారు. టీడీపీ ఎప్పుడూ తెలంగాణ బీజేపీతో కలిసి కార్యక్రమాలు చేపట్టలేదు. అసెంబ్లీ ఎన్నికల్లో కలిసి పని చేసిన తర్వాత జనసేన పార్టీ కూడా బీజేపీతో కలిసింది లేదు. మరి ఎన్డీఏ ఎక్కడుంది ?. చంద్రబాబు సొంతంగా టీడీపీని బలోపేతం చేయాలని ప్రయత్నిస్తున్నారని.. దాని కోసం ప్రశాంత్ కిషోర్, రాబిన్ సింగ్ సలహాలు తీసుకుంటున్నారని కొన్ని మీడియా సంస్థలు రిపోర్టు చేశాయి. కానీ దానికి కూడా ఒక్క అడుగు ముందుకు పడలేదు. చంద్రబాబు తెలంగాణ టీడీపీ అధ్యక్షుడ్ని కూడా నియమించలేదు. పార్టీని అలా వదిలేశారు. పార్టీలో చేరుతానని వచ్చిన తీగల కృష్ణారెడ్డి వంటి వారికి కూడా ఇంకా కండువాలు కప్పలేదు. ఆయన వ్యూహం ఏమిటో తెలియదు. అయితే ఎన్డీఏ ను తెలంగాణలో అధికారలోకి తీసుకు వచ్చే బాధ్యత చంద్రబాబు తీసుకుంటారని కేసీఆర్ అనుకుంటున్నారేమో తెలియదు కానీ.. చంద్రబాబు వస్తున్నారని కామెంట్ చేశారు. అయితే చంద్రబాబును బూచిగా చూపించే అరిగిపోయిన ఆయుధాన్ని కేసీఆర్ నమ్ముకునే ప్రయత్నం చేస్తున్నారని కొంత మంది సెటైర్లు వేస్తున్నారు.

## ఎవరిని పడితే వాళ్ళని కాంగ్రెస్ పార్టీలో చేర్చుకోవద్దు

### కాంగ్రెస్ పార్టీలో చేరే వారి విషయంలో తొందరపాటు వద్దు, పార్టీలో చేరే వారి గతాన్ని కూడా చూడాలి
### గతంలో వారు ఏ పార్టీలో ఉన్నారు, ఆ. పార్టీ అధికారం కోల్పోగానే, ఆ.పార్టీని ఎందుకు వీడినారో పరిశీలించాలి
### మల్లికార్జున్ కార్ గేమ్ అధ్యక్షులు కాంగ్రెస్

హైదరాబాద్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 20

అలాంటివారు ఏ పార్టీ అధికారంలోఉంటే ఆ పార్టీకే వెళ్తారనే విషయాన్ని గుర్తుంచుకోవాలి అటువంటి వాళ్లను పక్కన పెట్టండి.పార్టీకోసం కష్టకాలంలో పనిచేసిన వారికే ప్రాదాన్యత ఇవ్వండి కాంగ్రెస్ పార్టీ అంటే నిజంగా అభిమానించే వారిని, కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు పనిచేసేవారిని, గతంలో కాంగ్రెస్ పార్టీలో పనిచేసి నిరాశతో ఉన్నవాళ్లను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకోండిల అధికారంలో ఏ.పార్టీ ఉంటే ఆ. పార్టీలోకి మారే వారిని తొందరపడి చేర్చుకుంటే. కొత్తగా వచ్చిన వారికి ప్రాధాన్యతను, పదవులను ఇస్తూపోతే వాళ్లు మన.కష్ట సమయంలో మళ్లీ పార్టీని వదిలి పారిపోతారు.



జాగ్రత్త మల్లికార్జునఖర్గే.ఏఐసిసి అధ్యక్షులు

## ఆమె ఎంపిక వారసత్వం కాదు, జవసత్వం

ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 20



విద్యార్థి రాజకీయాల నుంచి ఢిల్లీ ముఖ్యమంత్రి పీఠం దాకా! రేఖా గుప్తా మరో పేరు రేఖా రాణి ఆమె ఢిల్లీ కొత్త ముఖ్యమంత్రిగా ఈ రోజు మధ్యాహ్నం ప్రమాణం చేయబోతోంది. ఆమె పేరును బీజేపీ హైకమాండ్ ఖరారు చేసింది. సీఎం పోస్టుకు వ్యూహంలో కొన్ని విశేషాలు ఉన్నాయి. యాభై ఏళ్ల వయస్సున్న ఆమె తొలిసారి ఎమ్మెల్యే షాలిమార్ బాగ్ నుంచి ఎన్నికైంది మొన్నటి ఎన్నికల్లో..! అంతకుముందు రాజకీయ అనుభవం లేదా అంటే. ఉంది! ఆమె పొలిటికల్ కెరీర్ విద్యార్థి రాజకీయాల నుంచి ప్రారంభమైంది. ఢిల్లీ యూనివర్శిటీ స్టూడెంట్ యూనియన్ , జనరల్ సెక్రెటరీగా, అధ్యక్షురాలిగా కూడా చేసింది ఏబీవీపీ ఫుల్ టైమ్ కార్యకర్త. న్యాయవిద్య చదువుకుంది.తరువాత ఢిల్లీలో రెండు సార్లు కౌన్సిలర్ తరువాత మహిళా మోర్చా జాతీయ ఉపాధ్యక్షురాలు. పార్టీ ఢిల్లీ విభాగం ప్రధాన కార్యదర్శి కూడా ఒకసారి ఢిల్లీ మేయర్ అభ్యర్థిగానూ పోటీపడింది. ఇప్పుడు ఈమె ఢిల్లీకి నాలుగో మహిళా ముఖ్యమంత్రి గతంలో షీలా దీక్షిత్, సుష్మాస్వరాజ్, అతిషి ఇప్పుడు రేఖా గుప్తా, బీజేపీ తరపున రెండో మహిళా ముఖ్యమంత్రి స్వస్థలం హర్యానాలోని జింద్ జిల్లా, జులానా సబ్ డివిజన్ నందిగఢ్ ఊరు తండ్రి జైట్క భగవాన్ స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా జనరల్ మేనేజర్ తను ఢిల్లీకి బదిలీ కాగా, కుటుంబం మొత్తం ఢిల్లీకి షిఫ్ట్ అయ్యింది ఆ కుటుంబానిది రాజకీయ కుటుంబం కాదు. ఆమె కుటుంబసభ్యులు జులానాలో ధాన్యం మార్కెట్‌లో చిన్న వ్యాపారం. అడితీదార్లు భర్త మనీష్ గుప్తా ఢిల్లీలోనే స్పేర్ పార్ట్స్ వ్యాపారం తను రాజకీయాల్లో లేదు భార్యకు బలమైన మద్దతుదారు కుమార్తె హర్షిత కూడా తండ్రికి వ్యాపారంలో సాయం చేస్తుంటుందఇదీ ఆమె కుటుంబ నేపథ్యం.


## గురువారం ఇంటర్మీడియట్ హాల్ టికెట్ విడుదల

అమరావతి నివాస్ న్యూస్ ఫిబ్రవరి 20



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తం గా 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల నిర్వహణకు అధికారులు సర్వం సిద్ధం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా మార్చి 1 నుంచి 20వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 1535 సెంటర్లలో ఈ పరీక్షలు నిర్వహించను న్నారు. మార్చి 1వ తేదీ నుంచి 19వ తేదీ వరకు ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్ష లు, అలాగే మార్చి 3వ తేదీ నుంచి 20వ తేదీ వరకు ఇంటర్ రెండో సంవత్సరం పరీక్షలు నిర్వహించను న్నట్లు ఇప్పటికే ఇంటర్ బోర్డు షెడ్యూల్‌ను కూడా విడుదల చేసింది. ఇక జనరల్ పరీక్షలు మార్చి 15వ తేదీతో ముగియను న్నాయి. ఫిబ్రవరి 5వ తేదీ నుంచి నిర్వహిస్తున్న ప్రాక్టికల్ పరీక్షలు నేటితో ముగు స్తాయి. ఈ ఏడాదికి ఇంటర్ పరీక్షలకు మొత్తం 10,58, 893 మంది విద్యార్థులు హాజరు కానున్నట్లు ఇంటర్ బోర్డు వెల్లడించింది. మొత్తం విద్యార్థుల్లో మొద టి సంవత్సరం జనరల్ విద్యార్థులు 5,00,963 మంది, ఒకేషనల్ విద్యార్థులు 44,581 మంది ఉన్నారు. మొత్తం విద్యార్థు ల్లో జనరల్ విద్యార్థులు 4,71,021 మంది, ఒకే షనల్ విద్యార్థులు 42,328 మంది ఉన్నారు. ఇక ఇంటర్ పరీక్షలకు ఈ రోజు నుంచి హాల్‌టికెట్లు పంపిణీకి ఇంటర్ బోర్డు ఏర్పాట్లు చేసింది. పరీక్షల నిర్వహణకు గత ఏడాది అనుసరించిన విధానాలనే ఈసారి కూడా అమలు చేస్తున్నట్లు బోర్డు పేర్కొంది.

# ఎమ్మెల్యే.వాకిటి శ్రీహరి సేవా సమితి ఆధ్వర్యంలో ఉచిత కంటి అద్దాల పంపిణీ



నివాస న్యూస్ ప్రతినిధి

నారాయణపేట జిల్లా కృష్ణ మండలంలోని కున్ని గ్రామంలో మక్తల్ నియోజకవర్గం శాసనసభ్యులు గౌరవ శ్రీ డాక్టర్ వాకిటి శ్రీహరి సహకారంతో లయన్స్ రామ్ రెడ్డి కంటి ఆసుపత్రి వారి సౌజన్యంతో కంటి శస్త్ర చికిత్స చేసుకున్న వారికి అందజేత.. మఖ్తల్ నియోజకవర్గం క్రిష్ణ మండలం కున్ని గ్రామంలో వాకిటి శ్రీహరి అన్న సేవా సమితి ఆధ్వర్యంలో ఇటీవల ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించగా దాదాపు 50 మందికి సమస్యలు గుర్తించి, మహబూబ్ నగర్ లోని కందూరు రాంరెడ్డి కంటి ఆసుపత్రిలో ఉచితంగా కంటి శస్త్ర చికిత్సలు పూర్తి చేశారు. తిరిగి కున్ని చేరుకున్న వారికి గురువారం ఉచిత కంటి అద్దాలు, మందులు, పండ్లు – బ్రెడ్లు ఉచితంగా అందజేశారు. కంటి శస్త్ర చికిత్సలు చేసుకున్న వారు ఎమ్మెల్యే కి ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులో సైతం మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడుతున్న శ్రీహరి అన్న సేవా సమితి కి తన వంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని ఎమ్మెల్యే గారు తెలపడం జరిగింది , కార్యక్రమంలో నాయకులు రాజప్ప గౌడ, ఎ.రవికుమార్, అంజప్ప, నూరుద్దీన్, బోయ నరసింహ, సురేష్, శ్రీనివాసులు ,తదితరులు పాల్గొన్నారు.

# పుట్టిన రోజు నాడే మృత్యువాత పడిన యువకుడు

నివాస్ న్యూస్ /



మేడ్చల్ మల్కాజ్ జిగ్రీ జిల్లా కీసర మండల్మేడ్చల్ జిల్లా : కీసర పోలీస్ స్టేషన్ పరిధిలో విషాదం చోటుచేసుకుంది యాద్గర్ పల్లి గండి చెరువు వద్ద తన జన్మదినం సందర్భంగా వేడుకలు జరుపుకునేందుకు రాత్రి వచ్చిన సూర్య దేవ్ 26 అనే యువకుడు తెల్లవారు జామున శవమై తేలాడు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని వెలికి తీశారు మృతుడు సూర్యదేవ్ విశాఖపట్నం కు చెందిన వాడు గా గుర్తించారు ,జన్మదినం సందర్భంగా గచ్చిబౌలిలో ఉంటున్న తన స్నేహితుల వచ్చాడు అయితే విందు కోసం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న కీసర మండలం యాద్గార్ పల్లి లోని గండి చెరువు వద్దకు స్నేహితులతో కలిసి వచ్చాడు ఈత కోసం చెరువులోకి దిగి ప్రమాద వశాత్తూ గల్లంతయ్యాడు పోలీసులకు సమాచారం అందించడంతో తెల్లవారు జామున సూర్యదేవ్ మృతదేహం వెలికితీశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు.

# ఢిల్లీ ముఖ్యమంత్రిగా రేఖా గుప్తా ప్రమాణస్వీకారం!



న్యూఢిల్లీ హైదరాబాద్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 20

ఢిల్లీ నూతన ముఖ్యమం త్రిగా రేఖా గుప్తా ప్రమాణ స్వీకారం చేశారు. ఆమెతోపాటు ఆరుగురు ఎమ్మెల్యేలు కూడా మంత్రులుగా ప్రమాణం చేశారు. రేఖ గుప్తా తో లెఫ్ట్ నేంట్ గవర్నర్ సక్సేనా ప్రమాణ స్వీకారం చేయించారు. నూతన ముఖ్యమంత్రి రేఖా గుప్తా,కీలక ప్రకటన చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు మహిళ లకు నెలకు రూ.2,500 ఆర్థిక సహాయం అందిస్తా మని ప్రకటించారు. మార్చి 8 లోపు నగదు జమ అవుతుందని, రేఖా గుప్తా చెప్పారు. మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ నిర్మించిన అద్దాల మేడ శీశ్ మహల్ ను మ్యూ జియంగా మారుస్తామని చెప్పారు. ఆప్ ప్రభుత్వ పాలనను విమర్శించన రేఖా గుప్తా ప్రతి పైసాకు ఆప్ ఢిల్లీ ప్రజలకు లెక్క చెప్పాల్సి ఉంటుందన్నారు. ఇక మీదట తాను ప్రజల మధ్యే ఉంటానని..నా బాధ్యతను నేను అత్యంత నిజాయితీగా నెరవేరుస్తా నని చెప్పుకొచ్చారు. నేను ఢిల్లీ ముఖ్యమంత్రిని అవుతానని ఎప్పుడూ అనుకోలేదని.. నాపై నమ్మ కం ఉంచి ముఖ్యమంత్రి బాధ్యతను నాకు ఇచ్చినందుకు ప్రధాని మోదీకి, బీజేపీ హైకమాం డ్‌కు ధన్యవాదాలు తెలిపారు.

# రాజీయే రాజా మార్గం

సిరిసిల్ల:రాజీయే రాజామార్గమని, రాజీమార్గం ద్వారా కేసులు పరిష్కరించు కునేందుకు వచ్చేనెల8న జాతీయ లోక్అదాలత్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు, కక్షిదారులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా న్యాయమూర్తి ఎన్ ప్రేమలత అన్నారు. గురువారం జిల్లా కోర్ట్ లో జాతీయ లోక్అదాలత్ కార్యక్రమానికి సంబందించిన పోలీస్ ఉన్నతాధికారుల తో గురువారం సన్నాహక సమావేశం నిర్వహించారు.

# రాజలింగమూర్తి హత్య సీఎం ఆరా!





హైదరాబాద్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 20

టి జి.భూపాలపల్లిలో నడిరోడ్డుపై రాజలింగమూర్తి హత్య ఘటనపై సీఎం రేవంత్ రెడ్డి ఆరా తీశారు. ఉన్నతాధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. సీఐడీ విచారణకు ఆదేశించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. మృతుడు మేడిగడ్డ ప్రాజెక్టు కుంగుబాటుకు బీఆర్ఎస్ కారణమని కేసు వేసిన సంగతి తెలిసిందే. కాగా భూవివాదమే హత్యకు కారణమని సమాచారం.

# సాహితీ హాస్పిటల్‌లో ఉచిత న్యూరో, ఆర్థో, డయాబెటిక్ వైద్య శిబిరం



సంగారెడ్డి,ఫిబ్రవరి 20,నివాస్ న్యూస్..

పట్టణంలోని ప్రముఖ సాహితీ హాస్పిటల్ ఆధ్వర్యంలో నేడు ( శుక్రవారం) ఉచిత న్యూరో, ఆర్థో, డయాబెటిక్ వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నారు. ఈ విషయాన్ని హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ రాము సాహితీ వెల్లడించారు.ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు జరిగే ఈ శిబిరంలో నరాల సమస్యలు, ఎముకల నొప్పులు, షుగర్, బీపీ వంటి సమస్యలపై నిపుణులైన వైద్యులు ఉచితంగా పరీక్షలు నిర్వహించనున్నారు. సంగారెడ్డి పట్టణంతో పాటు పరిసర గ్రామాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, శిబిరంలో పాల్గొని తమ ఆరోగ్య సమస్యలకు తగిన సలహాలు, చికిత్స పొందవచ్చని ఆయన తెలిపారు.

# మేడిగడ్డ ప్రాజెక్టుపై పిటిషన్ దారుడి దారుణ హత్య?



భూపాలపల్లి జిల్లా నివాస్ న్యూస్ ఫిబ్రవరి 20

కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ బ్యారేజీ కుంగిపోవడానికి బీఆర్ఎస్ ప్రభుత్వమే కారణమని కేసు వేసిన భూపాలపల్లికి చెందిన రాజలింగమూర్తి నిన్న రాత్రి దారుణ హత్యకు గురయ్యారు. బుధవారం రాత్రి 7.15 గంటల సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు కత్తులు, గొడ్డళ్లతో ఆయన్ను దారు ణంగా నరికి చంపేశారు. ఈయనపై గతంలో భూతగాదాల విషయమై పలు కేసులు నమోదు అయ్యాయి. హత్యకు పూర్తి వివరాలు తెలియరాలేదు. ఘటనపై ఇంకా ఫిర్యాదు అందలేదని పోలీసులు వెల్లడించారు. రాజలింగ మూర్తి వార్డు మాజీ కౌన్సిలర్ నాగవెల్లి సరళ భర్త. ఆమె 2019లో జరిగిన మున్సిపల్ ఎన్నిక ల్లో భూపాలపల్లిలోని 15వ వార్డు నుంచి బీఆర్ఎస్ తరపున కౌన్సిలర్ గా గెలుపొందారు. కొద్ది నెలల తర్వాత సరళను బీఆర్ఎస్ నుంచి బహిష్కరించారు.బాధితుడి కుటుంబ సభ్యులు తెలి పిన వివరాల ప్రకారం. బుధవారం రాజలింగమూర్తి తన స్వగ్రామం జంగేడు శివారు పక్కీరుగడ్డలో సోదరుల ఇంట్లో జరిగిన శుభకార్యానికి వెళ్లి ద్విచక్ర వాహనంపై భూపాలపల్లికి తిరిగి వస్తున్న సమయంలో. తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఎదురుగా రోడ్డును దాటుతున్న క్రమంలో నలుగురు వ్యక్తులు మంకీ క్యాపులు ధరించి ఆయన్ను చుట్టుముట్టారు. ఒక్కసారి గా కత్తులు, గొడ్డళ్లతో నరికారు. తలకు బలమైన గాయంతోపాటు, కడుపులో కత్తిపోట్ల కారణంగా పేగులు బయటకు వచ్చాయి. స్థానికులు వెంటనే ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఆప్పటికే ఆయన మరణించినట్లు వైద్యులు తెలిపారు

# బాలికలపై సామూహిక అత్యాచారం చేసిన వారిని వెంటనే అరెస్టు చేసి, కఠినంగా శిక్షించాలి

## దళిత ప్రజాసంఘాలు అంబేద్కర్ యువజన సంఘం మక్తల్

నివాస్ న్యూస్ ప్రతినిధి



నారాయణపేట జిల్లా మక్తల్. నియోజకవర్గ బుడగ జంగాల సంఘం అధ్యక్షతన ఎం ఆర్ పి ఎస్.మరియు దళిత ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఈ నెల 11 తారీఖున కర్ణాటక రాష్ట్రం,యాదగిరి జిల్లా,గురుమిటికల్ ప్రాంతానికి చెందిన సాయమ్మ, శ్యామమ్మ అనే బుడగ జంగాల దళిత బాలికలపై సామూహిక అత్యాచారం చేసి,చంపి చెరువులో పడివేసిన నిందితులనులి వెంటనే అరెస్టు చేసి,కఠినంగా శిక్షించాలని... మరియు బాధిత కుటుంబాలకు ఒక్కొక్కరికి 50 లక్షల రూపాయలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ యాదగిరి జిల్లా కేంద్రంలోని సుభాష్ చంద్రబోస్ చౌరస్తా నుండి యాదగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీలో అంబేద్కర్ యువజన సంఘం మక్తల్ మరియు పుడమి ఫౌండేషన్ గా పాల్గొని,జిల్లా ఎస్పీ పృథ్విక్ శంకర్.కి వినతి పత్రాలను అందజేయడం జరిగింది. అంతకు ముందు కలెక్టర్ కార్యాలయం ముందు నాయకులు మాట్లాడుతూ...ఈ దారుణ సామూహిక అత్యాచార ఘటన జరిగి 10 రోజులు కావస్తున్న కూడా ఇంకా నిందితులను అరెస్టు చేయకపోవడం అనేది అణగారిన వర్గాల ప్రజల పట్ల ఉన్న పోలీసుల,ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిదర్శనం అని,కావున వెంటనే ఎఫ్ఐఆర్ నమోదు చేసి,బాధితులకు ప్రభుత్వం న్యాయం చేయాలని... లేనిపక్షంలో దళిత సంఘాల నాయకుల ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా నిరసనలు చేపడతామని ప్రభుత్వాన్ని, పోలీసులను హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం,మక్తల్ అధ్యక్షులు పృథ్వీరాజ్,పుడమి ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షులు వెంకటపతి రాజు, అంబేద్కర్ యువజన సంఘం మక్తల్ క్రియాశీలక సభ్యులు తల్వార్ నరేష్,రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# 8 కిలోల గంజాయి పట్టివేత - నిందితుడు అరెస్టు

నివాస్ న్యూస్ ప్రతినిధి



సత్యవేడు తిరుపతి జిల్లా సత్యవేడు పట్టణం ఆంధ్ర సరిహద్దు మాధవపాకం మార్గం వద్ద స్థానిక పోలీస్ అధికారులు 8 కిలోల గంజాయి,మొబైల్ ఫోనుతో పాటు నిందితుడు బాలమురుగన్(43)ను అరెస్ట్ చేశారు.నిందితుడుతో పాటు స్వాధీనం చేసుకున్న గంజాయిని గురువారం సబ్ ఇన్స్పెక్టర్ కార్యాలయం వద్ద మీడియా ముందు ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఎస్సై రామస్వామి మాట్లాడుతూ మాదర్పాకం చెక్ పోస్ట్ వద్ద వాహనాల తనిఖీ చేపట్టమన్నారు.ఎర్రటి బ్యాగును చేతిలో పెట్టుకొని అక్కడ ఓ వ్యక్తి తిరుగుతుండగా అనుమానంతో దగ్గరకు పిలిపించుకొని తనిఖీ చేసామన్నారు.దీంతో ఎర్రటి బ్యాగ్లోని గంజాయి బయటపడింది అన్నారు.ఈ నేపథ్యంలో నిందితున్ని అదుపులోకి తీసుకొని విచారణ చేసామన్నారు. వైజాగ్ నుంచి గంజాయిని కొనుగోలు చేసి సత్యవేడు మీదుగా చెన్నైకు వెళ్తున్నట్టు విచారణలో తేలింది అన్నారు. పైగా నిందితుడు బాలమురుగన్ పాండిచ్చేరికి చెందిన వాసిగా గుర్తించామన్నారు.స్వాధీనం చేసుకున్న గంజాయి విలువ 80000 రూపాయలు ఉంటుందని ఆయన పేర్కొన్నారు. దీనిపై కేసు నమోదు చేసి నిందితున్ని కోర్టులో హాజరుపరచగా రిమాండ్ విధించినట్టు ఈ సందర్భంగా ఎస్సై రామస్వామి పేర్కొన్నారు.కాగా నిందితుడు బాలమురుగన్పై వైజాగ్ పోలీస్ స్టేషన్ లో కూడా కేసులు నమోదయిందన్నారు. గంజాయిని అక్రమంగా తరలించిన,వినియోగించిన చట్టపర చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ముఖ్యంగా గంజాయి మత్తులో పడి యువత వారి భవిష్యత్తును పాడు చేసుకోవద్దని సూచించారు.

# ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల నిర్మాణానికి ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టరు





నివాస్ న్యూస్ / మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా

మేడ్చల్ జిల్లా : ఎస్సీ, ఎస్టీ, బిసి ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మించడానికి కూకట్ పల్లిలోని సర్వే నంబరు 1009 లోని హౌజింగ్ బోర్డు స్థలాల వివరాలను ప్లాన్ ప్రకారం వివరిస్తూ కమీషనరుకు వివరించారు. తరువాత కుత్బుల్లాపూర్ మండలంలోని గాజులరామారం సర్వే నెం .220 లోని 20 ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని కమీషనరు, కలెక్టరు పరిశీలించారు. అనంతరం కాప్రా మండలంలోని జవహర్ నగర్ లోని సర్వే నంబరు 12 లోని 20 ఎకరాల స్థలాన్ని ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణానికి గాను జిల్లా అదనపు కలెక్టరు విజయేందర్ రెడ్డి మ్యాప్ ల ద్వారా వివరాలను తెలియజేసారు. ఈ పర్యటనలో జిల్లా అదనపు కలెక్టరు విజయేందర్ రెడ్డి, మల్కాజిగిరి ఆర్డిఓ శ్యాంప్రకాష్, కీసర ఆర్డిఓ ఉపేందర్ రెడ్డి, కూకట్ పల్లి తహాసీల్దారు స్వామి, కాప్రా తహాసీల్దారు సుచరిత, కుత్బుల్లాపూర్ తహాసీల్దారు, తదితరులు పాల్గొన్నారు.

# నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నారాయణపేట జిల్లా కు రాక

## పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన





నివాన్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా నియోజకవర్గంలో నేడు 21.2.2025 ఉదయం 11.30 గంటలకు పలు అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపన మహోత్సవాన్నికి విచ్చేయుచున్న గౌరవ ముఖ్యమంత్రివర్యులు .ఎనుముల రేవంత్ రెడ్డి రావడం జరుగుతుంది. కాబట్టి ఎలిప్యాడ్ యొక్క గ్రౌండ్,అప్పంపల్లి దగ్గర ఉన్న మెడికల్ కాలేజ్ మరియు సభ ఏర్పాట్లను పరిశీలించి మరియు తదనంతరం మీడియామిత్రులతో ప్రెస్ మీట్ పెట్టి మాట్లాడినా నారాయణపేట నియోజకవర్గ ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి మక్తల్ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి , అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ షాద్నగర్ ఎమ్మెల్యే ఈర్లపల్లి శంకర్ నారాయణపేట జిల్లా డిసిసి అధ్యక్షులు కె.ప్రశాంత్ కుమార్ రెడ్డిగారు.జిల్లా మహిళా అధ్యక్షురాలు ప్రసన్న జిల్లా ఓబీసీ అధ్యక్షులు గొల్ల కృష్ణయ్య వివిధ మండలాల అధ్యక్షులు'కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు..

# ఏసీబీకి చిక్కిన అవినీతి తిమింగలం



హైదరాబాద్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 20

ఏసీబీ వల్ల మరో చేప గంట క్రితమే ఎస్ .టి ఎస్.సి జి.ఎం బొప్పూరి, ఆనంద్ కుమార్ ఏసీబీకి పట్టుబడ్డారు తెలంగాణ రాష్ట్ర.ప్రతినితాము మారమంటే మారం తమకు అధికారం ఉన్నప్పుడే ఆస్తులను, పెంచుకుంటాం ప్రజలు ఎత్తకపోతే ఏమిటి తమ కావాల్సింది సొమ్ము అంటున్నారు. ప్రభుత్వ శాఖల పని చేసే కొంతమంది అవినీతి అక్రమార్కులు 40 రోజుల్లోనే తెలంగాణ రాష్ట్రాలు వ్యాప్తంగా కింద స్థాయి సిబ్బంది మొదలుకొని ఉన్నత స్థాయి సిబ్బంది వరకు 15 మంది ప్రభుత్వ ఉద్యోగులు లంచాలు. తీసుకుంటూ ఏసీబీ చిక్కి, జైలుఉసలు లెక్కపెడుతున్నారు హైదరాబాద్ రూ. లక్ష లంచం తీసుకుంటూ తెలంగాణ షెడ్యూల్డ్ కులాల సహకార అభివృద్ధి సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బొప్పూరి ఆనంద్ కుమార్‌ను, ఏసీబీటోల్ ఫ్రీ నంబర్ 1064కు కాల్ చేయండి. తెలంగాణ

# ఖమ్మం జిల్లాలో అనుమానా స్పదంగా హోంగార్డు మృతి?

## ఆత్మహత్య చేసుకున్నాడా? లేక ఈతకు వెళ్లి ప్రమాదవశాత్తు చనిపోయాడా?



ఖమ్మం జిల్లా నివాస్ న్యూస్ ఫిబ్రవరి 20

ఈతకు వెళ్లిన హోంగార్డు ప్రమాదవశాత్తు సాగర్ కాలువలో పడి ప్రాణాలు కోల్పోయాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం. ఖమ్మం జిల్లా నేలకొండపల్లి డిగ్రీ కాలేజ్ సమీపంలో మినీహైడల్ పవర్ ప్రాజెక్టు వద్ద అటుగా వెళ్లిన స్థానికులు కాలువలో మృతదేహాన్ని గుర్తించి పోలీసులకు సమాచార మిచ్చారు.అనంతరం మృతదేహాన్ని బయటకు తీశారు. మృతుడు మండల కేంద్రం లోని పీఎస్‌లో డ్రైవర్‌గా విధులు నిర్వహిస్తున్న హోంగార్డు గంటా నరేష్ (36)గా గుర్తించారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని నేలకొండపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నట్లు సమాచారం. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

# అపార్ ప్రక్రియను వేగవంతం చేయండి..



నివాస్ న్యూస్ ప్రతినిధి

అశ్వారావుపేట : ప్రతి పాఠశాలలో విద్యార్థులకు అపార్ ఐడి జనరేషన్ ను వేగవంతం చేయాలని ఈ విషయంలో మన జిల్లా వెనుకబడి ఉందని జిల్లా ప్లానింగ్ కోఆర్డినేటర్ సతీష్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని స్థానిక ఎమ్మార్సీ లో ఆశ్రమ పాఠశాలలు,గురుకులాలు ప్రైవేట్ పాఠశాలలు కళాశాలల ప్రధానోపాధ్యాయులు తో సమావేశం నిర్వహించారు ఆధార్ తో అనుసంధానం కానీ విద్యార్థుల వివరాలను జిల్లాకు మండల కార్యాలయం ద్వారా పంపించాలని ప్రతి విద్యార్థి అపార్ ఐడి జనరేట్ అయ్యే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంవో నాగరాజు శేఖర్, సీఎంవో సైదులు,ఎంఈఓ ప్రసాదరావు పాల్గొన్నారు.

# బీరు ధరలు పెంచి ఇప్పటికే మద్యం ప్రియుల మీద భారం మోపిన టీ ఎస్ రాష్ట్ర ప్రభుత్వం



హైదరాబాద్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 20

ఇప్పుడు బ్రాందీ, విస్కీ, రమ్, వైన్, విదేశీ స్కాచ్ (ఐఎఫ్ఎమ్ఎల్) మద్యం రకాల ధరల పెంపునకు ప్రయత్నాలు ప్రారంభించింది. రాష్ట్ర ప్రభుత్వం నియమించిన ధరల నిర్ణయ కమిటీ మద్యం ధరలను 15 శాతం నుంచి 20 శాతం మేరకు పెంచవచ్చని సూచిస్తూ నివేదిక ఇచ్చినట్టు తెలిసింది. రాష్ట్రంలో నిరుపేదలు తాగే చీప్ లిక్కర్ ధర చుక్కలనంటుతున్నది. 180 ఎంఎల్ ఉండే క్వార్టర్ చీప్ లిక్కర్ ధర రూ. 110 ఉంది. దీనిపై మరో రూ. 20 వరకు పెరిగే అవకాశముంది.

# హైడ్రాపై తిరగబడ్డ రియల్టర్స్

## తెలంగాణలో రియల్ ఎస్టేట్ వ్యాపారులు చావాలా బ్రతకాలా?



హైదరాబాద్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 20

హైడ్రా కమిషనర్ రంగనాథ్ వ్యాఖ్యలపై రియల్టర్స్ అసోసియేషన్ సీరియస్ ఫార్మ్ ల్యాండ్స్ కొనొద్దు అని ప్రజలకు చెప్పే అధికారం హైడ్రాకు ఎక్కడిది? ఇప్పటివరకు మీరు చేసిన కూల్చివేతల వల్ల ఎన్ని చెరువులను కాపాడారు? కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఎల్ ఆర్ ఎస్ ను రద్దు చేస్తామని, జీపీ లేఅవుట్ ప్లాట్లను రిజిస్ట్రేషన్ చేస్తామని ఇచ్చిన హామీ రంగనాథ్ కు తెలియదా? చెరువులు, ప్రభుత్వ స్థలాలు, పార్కుల మీద మాత్రమే హైడ్రాకు హక్కు ఉంది. పార్మ్ ల్యాండ్స్ ప్రభుత్వ స్థలాలు కాదు, వాటి గురించి మాట్లాడే హక్కు హైడ్రాకు లేదు తెలంగాణ రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ వ్యాపారులు బ్రతకకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తుందని రంగనాథ్ పట్ల రియల్టర్స్ అసోసియేషన్ ఆగ్రహం

# విద్యుత్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని వినతి



ఉమ్మడి అన్నమయ్య జిల్లా నివాస్ న్యూస్

విద్యుత్ కాంట్రాక్టు సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ ఈరోజు యునైటెడ్ ఎలక్ట్రికల్ ఎలక్ట్రీసిటీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు రాజంపేట విద్యుత్ శాఖ డి ఈ కార్యాలయంలో వినతి పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓబులవారిపల్లి మండలం గొబ్బూరి వారి పల్లె 33/11 సబ్ స్టేషన్ లో షిఫ్టు ఆపరేటర్లకు వెంటనే 14 నెలల జీతాన్ని చెల్లించి వారందరినీ వీధుల్లో అలాగే కొనసాగించాలని వినతి పత్రంలో పేర్కొన్నారు ముఖ్యంగా పసుపులేటి గంగాధర సాయి అనే ఆపరేటర్ను తొలగించామంటూ విద్యుత్ శాఖ ఎయి కిరణ్ ఏడి భాస్కర్ రావులు చెబుతూ అతని ని విధులకు రాణికునా అడ్డుకోవడం దారుణమన్నారు ఇప్పటికైనా విద్యుత్ శాఖ డివిజనల్ ఇంజనీరు గంగాధర సాయి కి జరిగిన అన్యాయం పై విచారణ చేపట్టి వెంటనే అతనిని విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల ఆధ్వర్యంలో ధర్నా చేపడతామని హెచ్చరించారు చివరగా విద్యుత్ శాఖ డి ఈ కార్యాలయంలోని అధికారి చంద్రశేఖర్ కు వినతి పత్రాన్ని అందజేశారు యు ఈ ఈ యు జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీహరి మరియు కాంట్రాక్ట్ వర్సెస్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు ఏ బాలకృష్ణ డివిజన్ అధ్యక్షుడు సుధాకర్ డివిజన్ కమిటీ సభ్యులు హరి నారాయణ పాల్గొన్నారు

# బిసి పొలిటికల్ జేఏసీ ఎదుల.మండల కమిటీ ఎన్నిక

నివాస్ న్యూస్ ప్రతినిధి



.బిసి పొలిటికల్ జెఎసి ఏదుల మండల కమిటీ ఎన్నిక మండల అధ్యక్షునిగా గువ్వల హనుమంతు ముదిరాజ్ మండల ప్రధాన కార్యదర్శిగా దాసరి జానకిరాముడు యాదవ్ బిసి పొలిటికల్ జెఎసి ఏదుల మండల అధ్యక్షునిగా గువ్వల హనుమంతు ముదిరాజ్ ని, మండల ప్రధాన కార్యదర్శిగా దాసరి జానకిరాముడు యాదవ్ ని నియమిస్తూ రాష్ట్ర చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈమేరకు గురువారం వనపర్తి జిల్లా ఏదుల మండల కేంద్రంలోని ఎర్రగట్టు ఆంజనేయస్వామి దేవాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారికి నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ బీసీలను చైతన్యం చేసి బీసీల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తూ, బీసీల రాజ్యాధికారం కోసం పాటు పడతామన్నారు. త్వరలో అన్ని గ్రామ కమిటీలు వేసి రాబోవు పంచాయతీ మరియు స్థానిక సంస్థల ఎన్నికలకు అభ్యర్థులను సిద్ధం చేస్తామని తెలిపారు. మాపై నమ్మకముంచి మండల బాధ్యతలు అప్పజెప్పిన స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ కి ఈ సందర్భంగా వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఎసి జిల్లా అధ్యక్షులు వనం తిరుపతయ్య యాదవ్, రాష్ట్ర కార్యదర్శి వజగౌని వెంకటన్న, జిల్లా కార్యదర్శి బత్తుల జితేందర్, కొత్తకోట మండల అధ్యక్షులు అంజన్న యాదవ్, ఆర్టీఐ విభాగం అధ్యక్షులు గుర్రం రాఘవేందర్, దేవర శివ ఏదుల మాజీ సర్పంచ్ మశన్న , డి.డి.యన్.యస్ వనపర్తి జిల్లా అధ్యక్షులు పీవీ లక్ష్మి కాంతచార్యులు, సుఖేందర్ రెడ్డి, ఏదుల గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రమేష్ యాదవ్, బీసీ సీనియర్ నాయకులు పసుపునూరి వెంకటయ్య, రాముడు, డిసబీసీయూ డైరెక్టర్ పరుశురాముడు యాదవ్, మత్య కార సంఘం అధ్యక్షులు గువ్వల ఉషన్, మాజీ వార్డు మెంబెర్ మునేష్, గ్రామ పెద్దలు నారంరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి మరియు రాజు బీమయ్య గాలయ్య మరియు కావలి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# రాగల మూడు రోజుల్లో తెలంగాణలో అక్కడక్కడా జల్లులు.

హైదరాబాద్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 20



రాష్ట్రంలో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 34 నుంచి 37 డిగ్రీల వరకు నమోదవుతున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. సాధారణం కన్నా రెండు నుంచి 5 డిగ్రీలు అధికంగా నమోదవుతున్నాయని వాతావరణ శాఖ అధికారి శ్రీనివాస్ రావు తెలిపారు. గత రెండు రోజులుగా ఉష్ణోగ్రతలు తగ్గుముఖం పట్టాయని వివరించారు. ఉష్ణోగ్రతలు సాధారణం కన్నా ఒకటి రెండు డిగ్రీలు మాత్రమే అధికంగా నమోదవుతున్నట్లుగా చెప్పారు. గాలిలో అనిశ్చితి కారణంగా రాగల రెండు మూడు రోజుల పాటు ఉష్ణోగ్రతలు ఇదే స్థాయిలో నమోదవ్వడంతో పాటు అక్కడక్కడ చిరు జల్లులు పడే అవకాశం ఉందని శ్రీనివాస రావు తెలిపారు. గత వేసవి కంటే ఈ ఏడు అధిక ఉష్ణోగ్రతలు : గత పది రోజులుగా నమోదవుతున్న ఉష్ణోగ్రతలు పరిశీలిస్తే అత్యల్ప, అత్యధిక ఉష్ణోగ్రతలు సాధారణం నుంచి రెండు నుంచి 5 డిగ్రీలు నమోదవుతున్నాయని శ్రీనివాస రావు తెలిపారు. గ్లోబల్ వార్మింగ్‌తో పాటు ఇతర పరిస్థితుల వల్ల గత 20 ఏళ్ల నుంచి ఏటికేడు ఉష్ణోగ్రతలో స్వల్పంగా పెరుగుదల కనిపిస్తుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సరాసరి ఉష్ణోగ్రత 37 డిగ్రీలుగా ఉందని తెలిపారు. గాలి దిశల్లో మార్పులు రావడం వల్ల తేమ కూడా ప్రవేశించి ఉక్కపోతకు కారణమవుతుందని వివరించారు. గత వేసవి కంటే ఈ ఏడు కూడా అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశముందని ఆయన తెలిపారు. గత రెండు రోజులుగా రాష్ట్రంలో ఉష్ణోగ్రతల ప్రభావం తగ్గిందని వాతావరణ అధికారి వివరించారు. ఉదయం నుంచి 4 గంటల సమయంలో 15 డిగ్రీల నుంచి 16 డిగ్రీల ఉష్ణోగ్రత పెరగడం వల్ల కొంచెం ఉక్కపోత ఉన్నట్లుగా అనిపిస్తుందని, గాలిలో అనిశ్చితి కారణంగా ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉన్నప్పుడు మధ్యాహ్నం సమయంలో ఉరుములు, మెరుపులతో కూడిన జల్లులు పడే అవకాశం ఉందన్నారు. గ్లోబల్ వార్మింగ్ కారణంగా గత 10- నుంచి 20 ఏళ్లుగా వాతావరణంలో ఉష్ణోగ్రతల్లో పెరుగుదల కనిపిస్తోంది. గాలి గతుల్లో మార్పులు రావడంవల్ల వాతావరణంలోకి తేమ ప్రవేశించి ఉక్కపోతకు కారణమవుతుందని, అధికారిక వాతావరణ అంచనాలు ఈ నెలాఖరు నాటికి ఐఎండీ విడుదల చేస్తుందని వాతావరణశాఖ అధికారి శ్రీనివాస రావు తెలిపారు.

# స్థలాలు.పరిశీలించిన ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి

నివాస న్యూస్ ప్రతినిధి



నారాయణపేట జిల్లా రూ. 7.50 కోట్లతో ఆర్టీఏ కార్యాలయ నిర్మాణం నెల రోజుల్లో ఆర్టీఏ కార్యాలయాన్ని షిఫ్ట్ చేయండి స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి నారాయణపేట ఎమ్మెల్యే డా చిట్టెం పర్ణిక రెడ్డి లోకపల్లి లక్ష్మమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. నారాయణపేట జిల్లా రోడ్డు రవాణ సంస్థ నూతన కార్యలయా భవన సముదాయాన్ని రూ. 7.50 కోట్లతో త్వరలోనే నిర్మాణాలు చేపట్టడం జరుగుతుందని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం జిల్లా కేంద్రానికి సమీపంలోని లోకాయపల్లి లక్ష్మమ్మకు ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆర్టీఏ కార్యాలయ నిర్మాణం చేపట్టే ప్రభుత్వ 5 ఎకరాల స్థలాన్ని పరిశీలించారు. యాద్గిర్ రోడ్‌లోని ఆర్టీఓ కార్యాలయాన్ని నెల రోజుల్లో ఇక్కడికి సిఫ్ట్ చేయాలని ఆర్టీఏ మేఘా గాంధీకి ఎమ్మెల్యే సూచించారు. ప్రస్తుతం నెల రోజుల్లో ట్రాక్ పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం తాత్కాలిక షెడ్యూల్ ఏర్పాటు చేసి సేవలను వినియోగంలోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. త్వరలోనే టెండర్లు పూర్తి అయి పనులు వేగవంతంగా అవుతాయన్నారు. ఆర్టీఏ కార్యాలయం ఈ ప్రాంతంలో ఏర్పాటు చేయడంతో అభివృద్ధికి అడుగులు పడతాయన్నారు. అ పక్కనే ఉన్న స్థలం పై ఎమ్మెల్యే అరా తీశారు. బైరంకొండ శివారు వరకు ప్రభుత్వ భూములు దాదాపు 92 ఎకరాల వరకు ఉంటాయని ఎక్లాస్‌పూర్ వాసులు ఎమ్మెల్యేకు తెలియజేశారు. గతంలో ఇక్కడే 50 ఎకరాలు సైనిక్‌స్కూల్ కోసం ప్రతిపాదనలు పంపించారని, రెండు ఎకరాలు ఎక్సైజ్‌శాఖ కార్యాలయానికి భూమి కెటాయించేందుకు గ్రామ పంచాయితీలో తీర్మాణాలు చేసినట్లు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. నారాయణపేట నియోజకవర్గం అభివృద్ధిలో అందరూ భాగస్వామ్యం కావాలని ఆ గ్రామస్థులను ఎమ్మెల్యే కోరారు. ఎమ్మెల్యేతో పాటు మార్కెట్ చైర్మన్ ఆర్.శివారెడ్డి, ఆర్టీఏ జిల్లా మెంబర్ పోషల్ రాజేశ్‌కుమార్, జిల్లా మత్స్యసహకార సంఘం అద్యక్షులు కాంతుకుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు రవికుమార్ చారీ, రాజురెడ్డి, భాస్కర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

# ఓబులవారిపల్లి షిఫ్ట్ ఆపరేటర్ను విధుల్లోకి తీసుకోకపోతే ఆందోళనలు ఉద్యమం చేస్తాము సిఐటియు

ఉమ్మడి అన్నమయ్య జిల్లా నివాస్ న్యూస్

ఓబులవారిపల్లి గోబ్బూరు వారి పల్లె మండలం 33/11 సబ్ స్టేషన్ లో గత 14 నెలలుగా పనిచేస్తున్న వంటి షిఫ్టు ఆపరేటర్ పసుపులేటి గంగాధర సాయిని వెంటనే విధుల్లోకి తీసుకోకాపోతే సిఐటియు ఆధ్వర్యంలో కార్మిక సంఘాలు ఆందోళనలు ఉధృతం చేస్తామని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు రవికుమార్ హెచ్చరించారు ఈరోజు ఆయన రాజంపేట సిఐటియు కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ 14 నెలల నుండి సబ్ స్టేషల్లో షిఫ్ట్ ఆపరేటర్ గా పని చేస్తుంటే జీతాలు ఇవ్వకుండా ఈరోజు ఉన్న ఫలంగా నువ్వు డ్యూటీ కి రావద్దు అని విద్యుత్ ఏఈ ఏడి భాస్కర్ రావులు చెప్పడం దుర్మార్గం అని దుయ్యపట్టారు జీతం ఇవ్వకుండా తొలగించడం దారుణమన్నారు ఏ కారణం ఏ నోటీసు లేకుండా ఒక కార్మికుడిని తొలగించకూడదు ని పేర్కొన్నారు వెంటనే విద్యుత్ శాఖ ఏఈ ఎ డి ఈలు రాజకీయ నాయకుల అడుగులకు మాడుగులేత్తకుండా గంగాధర సాయిని వెంటనే విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు అలాకాకుండా ఈ పోస్టులో వేరొకరిని నియమించే ప్రయత్నం చేస్తే కార్మిక పక్షాన సిఐటియు పోరాటాలకు సిద్ధమవుతుందని హెచ్చరించారు వెంటనే ప్రిన్సిపాల్ ఎంప్లాయ్ ఈ బాధ్యత తీసుకొని షిఫ్ట ఆపరేటర్ గా పనిచేస్తున్న గంగాధర సాయిని విధుల్లోకి తీసుకొని



ఒక కార్మికుడికి సంపూర్ణ న్యాయం చేయాలని డిమాండ్ చేశారు

# వేసవిలో మొక్కలకు తరుచూ తడుపులు ఇవ్వాలి: ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్

అశ్వారావుపేట : వేసవి కాలం సమీపించే తరుణంలో మొక్కలు వాడి పోకుండా నర్సరీ లకు తరుచూ తడుపులు ఇవ్వాలని ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్ కార్యదర్శులకు సూచించారు. గురువారం ఆయన మండలంలోని నారం వారి గూడెం,నారం వారి గూడెం కాలనీ,పాతల్లిగూడెం,పేరాయిగూడెం,అశ్వారావుపేట లలో గల వనమహోత్సం నర్సరీలను తనిఖీ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్ వరకు మొక్కలను మొక్కలను కంటికి రెప్ప వలే కాపాడుకోవాలని,మునగ సాగు ప్రోత్సహించాలని తెలిపారు. ప్రతీ పాఠశాల ప్రాంగణంలో కూరగాయ మొక్కలు,ఆకుకూర లు సాగు చేయడంతో పాటు మునగ,కరివేపాకు చెట్లను పెంచడం ద్వారా మధ్యాహ్నం భోజనం వంటకు ఉపయుక్తంగా ఉంటాయని తెలిపారు.



# డిల్లి కొత్త ముఖ్యమంత్రి రేఖ గుప్త

## మహిళా నాయకత్వానికి గౌరవ ప్రతీక !”

## బీజేపీ లీగల్ సెల్ జాతీయ నాయకులు శ్రీనివాస్ రెడ్డి





**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 20**

1. మహిళా శక్తికి గౌరవం – బీజేపీ అధిష్టానానికి ధన్యవాదాలు

భారతదేశ చరిత్రలో మరో కీలక ఘట్టం నమోదైంది. డిల్లి రాష్ట్రానికి రేఖ గుప్త ముఖ్యమంత్రిగా నియమితులవడంతో మహిళా నాయకత్వానికి మరింత ప్రాధాన్యం దక్కింది. ఈ సందర్భంగా బీజేపీ లీగల్ సెల్ జాతీయ నాయకులు ఆమెకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

2. ప్రజా సంక్షేమమే లక్ష్యం – రేఖ గుప్త విశేషాలు

ప్రజా సంక్షేమం, ప్రజా సమస్యల పరిష్కారమే తన ధ్యేయంగా న్యాయవాదిగా, రాజకీయవేత్తగా రేఖ గుప్త అంకిత భావంతో పని చేశారు. న్యాయవాదుల హక్కుల పరిరక్షణ కోసం ఆమె చేసిన కృషి ఎంతో ప్రాశస్త్యమైనది. ధైర్యం, పట్టుదల, మరియు న్యాయ పరమైన అవగాహనతో ముఖ్యమంత్రి స్థాయికి ఎదిగిన ఆమెకు విశేష అభినందనలు అందుతున్నాయి.

3. బీజేపీ నాయకత్వానికి కృతజ్ఞతలు

బీజేపీ అగ్రనేతలు నరేంద్ర మోడీ, అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, జెపి నడ్డా, కిషన్ రెడ్డి, బండి సంజయ్ లు రేఖ గుప్తకు అవకాశమివ్వడాన్ని అభినందిస్తూ, లీగల్ సెల్ నాయకుడు పిట్టా శ్రీనివాసరెడ్డి హర్షం వ్యక్తం చేశారు. మహిళా శక్తికి గుర్తింపు ఇచ్చినందుకు భారతదేశ ప్రజలు కూడా ముక్త కంఠంతో హర్షం వ్యక్తం చేశారు.

4. రేఖ గుప్త భవిష్యత్తు ఆశయాలు

సుప్రీంకోర్టు న్యాయవాదుల సంక్షేమం కోసం రేఖ గుప్త మరింత కృషి చేసి, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు పొందాలని పిట్టా శ్రీనివాసరెడ్డి ఆకాంక్షించారు. ఆమె సాధించిన విజయాన్ని భారతీయ మహిళల విజయంగా గుర్తిస్తూ, ఆయోధ్య రాముడిని ఆమె భవిష్యత్తు విజయాల కోసం ప్రార్థించామని తెలిపారు. ఈ సంఘటన మహిళా సాధికారతకు, న్యాయవాదుల హక్కుల కోసం పోరాడే వారికి మరింత ప్రేరణనిచ్చే ఘటనగా నిలిచిపోనుంది.

# చట్టాన్ని సంరక్షిస్తే నిందారోపణలా..

**నివాస్ న్యూస్ ప్రతినిధి**



సిరిసిల్ల : చట్టాన్ని సంరక్షిస్తే నిందారోపణలు చేయడం సరైంది కాదని, వ్యక్తిగత జీవితాన్ని భంగపరచడం సరికాదని, దుబాయ్ కేంద్రంగా సోషల్ మీడియా ఖాతాలు తెరిచి అధికారులపై రోత పోస్టులు పెట్టించడం బీఆర్ఎస్ పార్టీ పన్నాగమేనని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే శ్రీనివాస్ ఆరోపించారు. గురువారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆయన కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల ఇంచార్జీ కేకే మహేందర్ రెడ్డి తో కలిసి మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశంలో వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం అధికారంలో ఉండగా సిరిసిల్లలో బిఆర్ఎస్ నేతలు చేసిన అవినీతి అక్రమాలను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ బయట పెడుతుంటే, తనపై నిందారోపణలు చేయడం బిఆర్ఎస్ పార్టీ నేతల బరితెగింపు తనానికి నిదర్శనమని మండిపడ్డారు. గతంలో కూడా కబ్జా చేసి కట్టుకున్న తెలంగాణ భవన్ లో కేటీఆర్ కలెక్టర్ ను అనరాని మాటలు అనడాన్ని ఖండించి, ఐఏఎస్ లకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేసినట్లు గుర్తు చేశారు. ప్రభుత్వం ఇచ్చిన బాధ్యతతో సక్రమంగా విధులు నిర్వర్తిస్తుంటే, కంట్లో నలుసయ్యాడని కలెక్టర్ పై నిందలు వేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫోను ట్యాపింగులు చేసి నేతలు, సినీ తారలు, భార్యాభర్తలు మాట్లాడుకున్న మాటలు విన్నారని, ఇంతకంటే నీచమైన సంస్కృతి మరొకటి ఉంటుందా అని ప్రశ్నించారు. అందుకే ప్రజలు గత ఎన్నికల్లో బుద్ధి చెప్పారని, ప్రభుత్వ ఆస్తులను ప్రజాధనాన్ని కాపాడాలని ప్రజలు ప్రజా ప్రభుత్వాన్ని ఎన్నుకున్నారని గుర్తు చేశారు. స్వయానా కలెక్టర్ తనపై ఎలాంటి కేసులు లేవని ప్రకటించినా, తన వ్యక్తిగత జీవితంలోకి తొంగి చూడడాన్ని ఖండించారు. ఎన్నికల కోడ్ ఉన్న క్రమంలో రాజకీయ నాయకుల ఫోటోలు, విగ్రహాల లాంటి వాటికి ముసుగులు వేస్తారన్న ఇంగిత జ్ఞానం కూడా బిఆర్ఎస్ నేతలకు లేదని, ప్రభుత్వ స్థలంలో ఉన్న టీ స్టాల్ కు కేటీఆర్ బొమ్మ ఉందని తొలగించాలని చెప్పడం తప్పు అని ప్రశ్నించారు. ఈటల రాజేందర్ చేసిన వాక్యాలు బిజెపి, బీఆర్ఎస్ రెండు పార్టీలు ఒకటే నన్న పదానికి బలాన్ని చేకూరుతున్నాయని చెప్పారు. అధికారులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని ఇకపై జిల్లా కలెక్టర్ పై రోత పుట్టించే పోస్టులు పెడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ వెలుముల స్వరూప, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాముని వనిత, సంగీతం శ్రీనివాస్, కల్లూరు చందన ,గోనె శరణ్య, గుండ్ల పెల్లి గౌతమ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అయోడిన్ లోపంపై అవగాహన సదస్సు ..

**నివాస్ న్యూస్ ప్రతినిధి**




భువనగిరి : గర్భిణీ స్త్రీలకు పిల్లలకు కౌమార దశలో ఉన్న వారికి అయోడిన్ లోపం ఆందోళన కలిగిస్తుందని వైద్య మరియు ఆరోగ్య శాఖ జిల్లా ఉపా అధికారి డాక్టర్ యశోద తెలిపారు. గురువారం భువనగిరి పట్టణంలోని విశ్రాంత ఉద్యోగుల భవనంలో ఇన్స్టిట్యూట్ ఫర్ గ్లోబల్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో అయోడిన్ లోపము సూక్ష్మ పోషకాల ద్వారా వచ్చే వ్యాధులపై అవగాహన కల్పించారు. మనము భుజించే ఆహారంలో అయోడిన్ లేకపోవడం వలన అయోడిన్ లోపం ఏర్పడి గాయిటర్, క్రేటినిజం, థైరాయిడ్, మరియు న్యూరోమేటర్ లోపాలు మరియు గర్భిణి స్త్రీలలో తరచుగా అబార్షన్లు జరగడం. పిల్లలలో మందబుద్ధిగా ఉండుట, శరీరా పెరుగుదల లేకపోవుట, నీరసంగా ఉండుట మొదలగు వ్యాధి లక్షణాలు కలిగి ఉంటారు. ఈ అయోడిన్ లోపము మరియు రక్తహీనత నివారించుట కొరకు సూక్ష్మ పోషకాహాలు అధికంగా ఉండే ఆహార పదార్థాలు ఐన సముద్ర చేపలు, పాలు, మాంసం, గుడ్లు, అయోడైజ్డ్ ఉప్పు, పచ్చని ఆకుకూరలు, ఉసిరి, జామ, నిమ్మ వంటి విటమిన్ సి మరియు క్యాల్షియం ఐరన్ ఎక్కువగా ఉండే పెరుగు, పాలు, రాగులు వంటి ఆహార పదార్థాలను రోజూ వారి ఆహారంలో తీసుకోవాలని తెలియజేశారు. డాక్టర్ కావాలి రామకృష్ణ జిల్లా వ్యాధి నిరోధక టీకా అధికారి గారు మాట్లాడుతూ “మె ప్లేట్ ఫర్ ది డే” సిఫార్స్ మేరకు ఎనమిది రకాల స్థూల పోషకాలు మరియు సూక్ష్మ పోషకాలు అధికంగా లభించే కూరగాయలు, పండ్లు, పచ్చని ఆకుకూరలు, వేర్లు, దుంపలు, తృణధాన్యాలు మరియు చిరుధాన్యాలు కలిగే ఆహార పదార్థాలను రోజువారి ఆహారంలో తీసుకోవాలి. వాటితో పాటు పప్పులు, మాంసపు ఆహారాలు, గుడ్లు, గింజలు, నూనె గింజలు మరియు పాలు పెరుగుతో సమృతమై ఉండాలి అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాస్ మీడియా అధికారి వి అంజయ్య, ఇనిస్టిట్యూట్ ఫర్ గ్లోబల్ డెవలప్మెంట్ కో ఆర్డినేటర్ ప్రవీణ్, డాక్టర్ అనూష ట్రైనర్, కుంభం రాజీవ్, కృష్ణ మరియు మహిళా ఆరోగ్య కార్యకర్తలు, ఆశలు పాల్గొన్నారు.

# రెండో రోజు కొనసాగుతున్న క్రీడలు..

**నివాస్ న్యూస్ ప్రతినిధి**







అశ్వారావుపేట : వ్యవసాయం విశ్వవిద్యాలయం బోధనా సిబ్బంది క్రీడా సంస్కృతి,సాహితీ మీట్ – 2025 లో భాగంగా స్థానిక వ్యవసాయ కళాశాలలో జరుగుతున్న కార్యక్రమంలో మొదటి రోజు బుధవారం పురుషులు విభాగంలో క్రికెట్,వాలీ బాల్,మహిళా విభాగంలో క్యారమ్స్,టెన్నీకాయిట్ ఆటలు నిర్వహించారు. క్రికెట్ లో రాజేంద్రనగర్ జోన్ దక్షిణ తెలంగాణ జోన్ లు తల పడగా రాజేంద్రనగర్ జోన్ విజయం సాధించింది. ఉత్తర తెలంగాణ జోన్ మధ్య తెలంగాణ జోన్ లు పోటి పడగా మధ్య తెలంగాణ జోన్ విజయం సాధించింది. రెండో రోజు గురువారం క్రికెట్ ఫైనల్స్ లో రాజేంద్ర నగర్ – మధ్య తెలంగాణ జోన్ లు పోటిపడి మధ్య తెలంగాణ విన్నర్ గాను,రాజేంద్రనగర్ రన్నర్ గానూ నిలిచాయి. వాలీ బాల్ లో బుధవారం రాజేంద్రనగర్ దక్షిణ తెలంగాణ తల పడగా దక్షిణ తెలంగాణ జోన్ విజయకేతనం ఎగురవేసింది. కేరమ్స్ లో ఉత్తర తెలంగాణ రాజేంద్రనగర్ జోన్ లు పోటీపడి రాజేంద్రనగర్ విజయం సాధించింది. టెన్నీకాయిట్ లో రాజేంద్రనగర్ జోన్ విజయం సాధించింది. రెండో రోజు గురువారం పురుషుల విభాగంలో వాలీబాల్ లో ఉత్తర తెలంగాణ – మధ్య తెలంగాణ జోన్ లు పోటీపడి మధ్య తెలంగాణ విన్నర్ గా నిలిచింది. బాల్ బాడ్ మెయింటెన్ లో ఉత్తర తెలంగాణ – దక్షణ తెలంగాణ జోన్ లు పోటి పడి దక్షిణ తెలంగాణ విన్నర్ గా నిలిచింది. మధ్య తెలంగాణ – రాజేంద్రనగర్ పోటీపడి రాజేంద్ర నగర్ విన్నర్ గా,మధ్య తెలంగాణ రన్నర్ గా నిలిచింది. షటిల్ బాడ్మెంటిన్ లో దక్షిణ తెలంగాణ – మధ్య తెలంగాణ ఆడి దక్షిణ తెలంగాణ విన్నర్ గాను,మధ్య తెలంగాణ రన్నర్ గాను నమోదు అయ్యాయి. మధ్య తెలంగాణ – రాజేంద్రనగర్ పోటీపడి రాజేంద్ర నగర్ విన్నర్ గాను,మధ్య తెలంగాణ రన్నర్ గా నిలిచాయి. టేబుల్ టెన్నిస్ లో ఉత్తర తెలంగాణ – మధ్య తెలంగాణ పోటి పడి ఉత్తర తెలంగాణ విన్నర్ గాను మధ్య తెలంగాణ రన్నర్ గా నిలిచింది. చదరంగంలో దక్షిణ తెలంగాణ– రాజేంద్రనగర్ లు ఆడగా రాజేంద్రనగర్ విన్నర్ గా నిలిచింది. దక్షిణ తెలంగాణ – మధ్య తెలంగాణ ఆడి మధ్య తెలంగాణ విన్నర్ గా దక్షిణ తెలంగాణ రన్నర్ గా నిలిచింది. మహిళా విభాగంలో చదరంగంలో రాజేంద్రనగర్ – దక్షిణ తెలంగాణ పోటీపడి రాజేంద్ర నగర్ విన్నర్ గా,దక్షిణ తెలంగాణ రన్నర్ గా నిలిచింది. క్యారమ్స్ డబుల్స్ లో దక్షిణ తెలంగాణ– రాజేంద్రనగర్ లు పోటీపడి దక్షిణ తెలంగాణ విన్నర్ గా,రాజేంద్రనగర్ రన్నర్ గా నిలిచాయి. టెన్నీకాయిట్ లో రాజేంద్రనగర్ – మధ్య తెలంగాణ ఆడి రాజేంద్రనగర్ విన్నర్ గా,మధ్య తెలంగాణ రన్నర్ గా నిలిచాయి. టేబుల్ టెన్నిస్ లో మధ్య తెలంగాణ – దక్షిణ తెలంగాణ పోటీపడి మధ్య తెలంగాణ విన్నర్ గా,దక్షిణ తెలంగాణ రన్నర్ గా నిలిచాయి.

# ఆత్మబంధు కార్యక్రమంలో అన్న దానం..

**నివాస్ న్యూస్ ప్రతినిధి**




పెద్దవూర : నాగార్జునసాగర్ నియోజకవర్గ ప్రజల మనస్సుల్లో చెరగని ముద్ర వేసుకున్న బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండురంగారెడ్డి మునుపెన్నడూ లేని విధంగా అడగ్గానే లేదనకుండా ప్రతి ఒక్క నిరుపేద కుటుంబానికి వెన్నుదన్నుగా నిలుస్తున్నారు. నల్గొండ జిల్లా, నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని పలు మండలాల వివిధ గ్రామాల్లో నివసించే రాగి లక్ష్మయ్య త్రిపురారం మండలం చెన్నాయిపాలెం, కొండ చంద్రమ్మ నిడమనూరు మండలం నందికొండవారి గూడెం,సింగం గురవయ్య త్రిపురారం మండలం పెద్దదేవుల పల్లి, కాశిమల దేవదానం నిడమనూరు మండలం బొక్కమంతులపహాడ్, జినకల పుల్లమ్మ అనుముల మండలం పంగవానికుంట, గాదె భద్రమ్మ అనుముల మండలం హాలియ మున్సిపాలిటీ, కొండా ముత్తమ్మ అనుముల మండలం శ్రీనాథపురం, గుంజ భాస్కర్ గుర్రంపోడు మండలం ఆమలూరు, ఈసా మల్లయ్య త్రిపురారం మండలం దుగ్గేపల్లి, బొందుగుల భాగ్యమ్మ నిడమనూరు మండలం వెనిగండ్ల, వరికుప్పల నరసింహ తిరుమలగిరి సాగర్ మండల కేంద్రం, పెరుమాళ్ళ రాములు పెద్దవూర మండలం బట్టుగూడెం, బుర్ర లక్ష్మమ్మ నిడమనూరు మండలం నారమ్మ గూడెం, గ్రామాల్లో మృతి చెందిన వారి కుటుంబాలకి అండగా బుసిరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆత్మబంధు కార్యక్రమంలో భాగంగా ఒక్కొక్క కుటుంబానికి 100 చొప్పున భోజనాలు పంపించారు. ఈ సందర్భంగా పాండు రంగారెడ్డి మాట్లాడుతూ.. నిరుపేద కుటుంబాలకు అండగా సహాయం కోసం టోల్ ఫ్రీ నెంబర్ 9581742356 కు సంప్రదించవలసినదిగా కోరారు.నిరుపేదలని ఆదరిద్దాం అనే సదుద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# అంబరాన్ని అంటిన రెక్కల రామక్క జాతర సంబరాలు ..



**నివాస్ న్యూస్ ప్రతినిధి**

ఆళ్ళపల్లి : ఆళ్ళపల్లి మండలంలోని పెద్దూరు గ్రామంలో గురువారం కొమరం వంశస్థుల రెక్కల రామక్క నిండు జాతర సంబరాలు అంబరాన్ని అంటేలా జరిగాయి. మూడో రోజు ఈ నిండు జాతరకు భక్తులు, జన సంద్రంతో జాతర ప్రదేశం కిటకిటలాడింది. కొమరం వంశీయుల సంస్కృతి సంప్రదాయ పద్ధతిలో ఆలయ కమిటీ పూజారులు ఆరాధ్య దైవానికి పూజలు నిర్వహించారు. గురువారం నిండు జాతరకు పినపాక, భద్రాచలం, ఇల్లందు నియోజకవర్గాల ఎమ్మెల్యేలు పాయం వెంకటేశ్వర్లు, తెల్లం వెంకటరావు, కోరం కనకయ్యలు కొమరం వంశీయుల ఇలవేల్పు రెక్కల రామక్కను దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. దీనికి ముందు స్థానిక ఎమ్మెల్యే పాయం, తెల్లంలను కొమరం వంశీయులు ఘనస్వాగతం పలికి, శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా పినపాక ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కొమరం వంశీయులు రెక్కల రామక్క దేవత జాతరకు హాజరవ్వడం ఆనందాన్ని కలిగిస్తుందన్నారు. నిండు జాతరలో రెక్కల రామక్క దేవతను దర్శించుకుని, పూజించడం అదృష్టంగా భావిస్తున్నానని చెప్పారు. రెక్కల రామక్క దేవత అనుగ్రహం పినపాక నియోజకవర్గం ప్రజలకు ఎల్లప్పుడూ ఉండాలనికోరామన్నారు.అనంతరం ఎమ్మెల్యే పెద్దూరు గ్రామంలో జాతర సందర్భంగా నిర్వహిస్తున్న ఉమ్మడి ఖమ్మం జిల్లా స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ లో క్రీడాకారుల పరిచయ కార్యక్రమం చేపట్టి, కొంతసేపు వీక్షించారు. ఈ నిండు జాతరలో స్థానిక మాజీ జెడ్పీటీసీ కొమరం హనుమంతరావు, హాజరయ్యారు.

# రోడ్డు ప్రమాదాలను నివారించడంలో పాలకులు విఫలం..

**నివాస్ న్యూస్ ప్రతినిధి**



భువనగిరి : నిత్యం వందలాది మంది ప్రయాణం చేసే రోడ్డులను మరమ్మత్తులు చేసి ప్రయాణికులకు ఇబ్బంది లేని ప్రయాణం కల్పించడంలో యాదాద్రి భువనగిరి జిల్లా అధికారులు, స్థానిక శాసనసభ్యులు ప్రజాప్రతినిధులు పూర్తిగా విఫలం అయ్యారని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్ అన్నారు. గురువారం భువనగిరి నుండి హనుమకొండ, జనగాం, తొర్రూర్ వెళ్లే రహదారి మాస్ కుంట వద్ద గుంతల మయమై అనేక ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోతున్న తరుణంలో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో గుంతల మయమైన రోడ్డును మట్టితో పూడిచారు. అనంతరం వారు మాట్లాడుతూ ..రోడ్డు భద్రతా వారోత్సవాలను నిర్వహిస్తున్న ప్రభుత్వాలు కనీసం రోడ్డు మరమ్మత్తుల పట్ల సోయి లేకుండా ఉన్నారన్నారు. కళ్ళ ముందే ప్రమాదాలు జరుగుతున్న కనీసం పట్టించుకునే పరిస్థితి లేదని, ప్రాణాలు పోతే తప్ప ప్రజా ప్రతినిధులు అధికారులు స్పందించరా అని వారు ప్రశ్నించారు. భువనగిరి నుండి హనుమకొండ జనగాం తొర్రూర్ జిల్లా కలెక్టర్ కార్యాలయంకు వెళ్లే రహదారి వెంట రోజుకు వందల సంఖ్యలో వాహనాలు ప్రయాణికులు ప్రయాణం చేస్తుంటారు రోడ్డు గుంతల మయంగా మారి అనేక ప్రమాదాలు జరుగుతున్న స్థానికంగా ఉన్న శాసనసభ్యులు కనీసం దృష్టి పెట్టకుండా మొద్దు నిద్రలో ఉన్నారని వారు ఎద్దేవా చేశారు. గతంలో పరిపాలించిన టిఆర్ఎస్, ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రజల పట్ల ప్రజల ఇబ్బందుల పట్ల కనీసం పట్టించుకునే పరిస్థితి లేదని వారు అన్నారు. వెంటనే ఆర్ అండ్ బి అధికారులు స్థానిక శాసనసభ్యులు స్పందించి గుంతల మయమైన రోడ్ల స్థానంలో నూతన బీటీ రోడ్డు నిర్మాణం చేసి వాహనాదారులను ప్రమాదాలను నిలువరించాలని వారు డిమాండ్ చేశారు. వీరితోపాటు కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి దయ్యాల మల్లేష్, జిల్లా కమిటీ సభ్యులు షేక్ రియాజ్, జిల్లా నాయకులు ఎండి సాజిద్, ఎండి సోహెల్, ప్రవీణ్, ఫయాజ్ పాల్గొన్నారు.

# పగిళ్ల వెంకట్ రెడ్డి నేత్రదానానికి అంగీకరించిన కుటుంబసభ్యులు



**నివాస్ న్యూస్ ప్రతినిధి** చౌటుప్పల్ : మండలంలోని ధర్మోజీగూడెం గ్రామానికి చెందిన రిటైర్డ్ ఆర్టీసి డ్రైవర్ పగిళ్ల వెంకట్ రెడ్డి 68 సంవత్సరాలు, తేదీ 19/2/2025, బుధవారం మధ్యాహ్నం 12.45 గంటల ప్రాంతంలో అనారోగ్యంతో స్వగ్రామంలోని ఇంటివద్దనే స్వర్గస్తులైనారు. ఇటువంటి బాధాకరమైన సమయంలో వీరి కుటుంబమంతా తీవ్ర మనోవేదనకు గురియై ఉన్నప్పటికీ వీరి శ్రీమతి పగిళ్ల శశిరేఖ కుమార్తెలు కవిత రఘురెడ్డి, కల్పనమల్లారెడ్డి,కరుణరాకేష్ రెడ్డి, దీప్తిభాస్కర్ రెడ్డిలతో సంప్రదించి నేత్రదాన ప్రాముఖ్యతను వివరించడంతో వీరు తమ కుటుంబపెద్ద వెంకట్ రెడ్డి నేత్రదానానికి అంగీకరించారు.నల్లగొండ లయన్స్ క్లబ్ ఐ డొనేషన్ సెంటర్ కు చెందిన కౌన్సిలర్ చంద్రశేఖర్ చిరునోముల సహకారంతో టెక్నీషియన్ జానీ ధర్మోజీగూడెంకు చేరుకొని ఇంటి వద్దనే రాత్రి 9: 00 గంటల సమయంలో నేత్రలను సేకరించారు. ఇంటిల్లిపాది తీవ్ర విషాదంలో మునిగి ఉన్న సమయంలోనూ గ్రామంలో ఇటువంటి ఆదర్శ నిర్ణయం తీసుకుని మరొకరికి కంటి చూపును ప్రసాదించే గొప్ప కార్యంలో పలుపంచుకున్న వెంకట్ రెడ్డి కుటుంబసభ్యులు పలువురికీ ఆదర్శంగా నిలిచారు.మరణానంతరం 6 నుండి 8 గంటలలోగా నేత్రదానం చేయించవలెనని ఒకవేళ పార్థివ దేహం ఫ్రీజర్ బాక్స్ లో ఉంటే 12 నుంచి 15 గంటలలోగా నేత దానం చేయించ వచ్చునని, మరణానంతరం నేత్రదానం చేసినవారికి మోక్ష సిద్ధి లభిస్తుందని “వాల్మీకి రామాయణం, అయోధ్య కాండ 12వ సర్గ, శ్లోకం నెంబర్ 43” లో, అలానే అన్ని మత గ్రంథాలలో కూడా వ్రాయబడి ఉందని కోఆర్డినేటర్ చంద్రశేఖర్ చిరునోముల తెలిపారు.

# ప్రైవేట్ - ప్రభుత్వ స్కూళ్లలో పిల్లల ప్రాణాలకు భద్రత ఎక్కడ.

మొన్న సింగరాయకొండ లో చైతన్య స్కూలు.
నేడు టంగుటూరులో జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాల.
భయాందోళన లో విద్యార్థుల తల్లిదండ్రులు. యాజమాన్యం నిర్లక్ష్యమా. సిబ్బంది అలసత్వమా.
రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ శ్రీ డోల బాల వీరాంజనేయ స్వామి. మీరైనా చర్యలు తీసుకోండి.
ఈ రెండు ఘటనలపై విచారణకు ఆదేశాలు ఇవ్వండి. మంత్రి డాక్టర్ స్వామికి విద్యార్థుల తల్లిదండ్రుల విన్నపం.





సింగరాయకొండ నివాస్ న్యూస్ ప్రతినిధి ఫిబ్రవరి 20. రాత నేర్చుకో నీ తలరాత మార్చుకో అన్న పెద్దలు చెప్పిన సూక్తిని పలువురు విద్యార్థి విద్యార్థినిల తల్లిదండ్రులు వారి వారి పిల్లల బంగారు భవిష్యత్తు కొరకు ఎన్నో కష్టాలు పడుతూ కూలి నాలి చేసుకుంటూ ఒకపక్క కుటుంబ పోషణ జరుపుకుంటూ మరో ప్రక్క తమ తమ బిడ్డల బంగారు భవిష్యత్తు కొరకు ఉన్నత చదువులు చదివించి వారి కాళ్ళ మీద వారు నిలబడే దిశగా బాల బాలికల తల్లిదండ్రులు ఎన్నో ఆశలు పెట్టుకుంటారు బిడ్డలు ఉత్తీర్ణులు అయితే అంతకుమించి మాకు సంతోషం ఏమీ లేదంటూ చెప్పుకుంటారు తల్లిదండ్రులు అధిక ఫీజులు వసూలు చేస్తున్నప్పటికీ అయినా సరే భరిస్తూ తమ తమ బిడ్డలను ప్రైవేటు పాఠశాలల్లో విద్యాభ్యాసం కొరకు పంపక తప్పదు యాజమాన్యం చెప్పిన ఫీజులు చెల్లిస్తూ మరోపక్క స్కూలు యాజమాన్యం చెప్పిన డబ్బులు చెల్లిస్తూ వారి వారి పిల్లలను ప్రైవేట్ స్కూళ్లకు పంపిస్తుంటారు అంతవరకు బాగానే ఉంది. ఈనెల 14వ తేదీన సింగరాయకొండ మండలం మూలగుంటపాడు గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న చైతన్య స్కూల్లో ఇద్దరు పదవ తరగతి విద్యార్థుల మధ్య జరిగిన ఓ చిన్నపాటి మాట అది కాస్త చిలికి చిలికి గాలి వాన లాగా మారి ఒకరిపై ఒకరు దాడికి పాల్పడ్డారు ఒక విద్యార్థిపై మరొక విద్యార్థి తమ జామెంట్రీ బాక్స్లో ఉన్న వస్తువులను పట్టుకొని అవతల విద్యార్థి తలపై బలమైన గాయాలు చేశాడని మీడియాలో కోడై కూసింది, ఈ విషయం తెలుసుకున్న ప్రజానీకం ఒక్కసారిగా నివ్వెర పోయారు. మూలగుంటపాడు చైతన్య స్కూల్ యాజమాన్యం లోపమా. లేదా సిబ్బంది నిర్లక్ష్యమ్మ అన్న విషయం ప్రశ్నార్థకముగా మారింది తమ తమ బిడ్డల చదువు కొరకు ఈ స్కూలుకి పంపిస్తుంటే ఇక్కడ ఒకరిపై ఒకరు విద్యార్థులు దాడి చేసుకుని బలమైన గాయాలు తలకు తగిలి గాయాలు పాలైనప్పటికీ అక్కడ విద్యాభ్యాసం నేర్పే వారు అప్పటిదాకా పై ఘటనపై ఎందుకని ఆదిలోనే చర్యలు తీసుకోలేదు అన్న ప్రశ్న కూడా సందేహం వ్యక్తం అవుతుంది ఒకవేళ జరగరానిది జరిగినట్లయితే ఆ పిల్లల ప్రాణాలకు దిక్కు ఎవరు? ఇక్కడ ఎవరు నైతిక బాధ్యత వహించవలసి ఉంది? అన్న ప్రశ్నలు కూడా సందేహం వ్యక్తం అవుతున్నాయి? ఒకటి రెండు రోజులు ఇదే విషయంపై ఎక్కడ పట్టిన చర్చనీయాంసముగా మారింది? ఆ తర్వాత ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉండడానికి కారణం ఏమిటి? ఇప్పటికీ ఈ ప్రశ్న మిలియన్ డాలర్ల ప్రశ్నగా మారింది? ఘటన జరిగిన తర్వాత ఆసుపత్రులకు తీసుకువెళ్లి ట్రీట్మెంట్ చేయించడం కాదు? తరగతి గదుల్లోనే విద్యార్థులపై ఫోకస్ పెట్టవలసిన బాధ్యత యాజమాన్యం మరియు సిబ్బంది మీద ఆధారపడి ఉంది? ఎలాగో అదృష్టం బాగుండి ఆ పిల్లవాడు బయటపడినాడు? ఈ ఘటనపై పూర్తిస్థాయిలో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మరియు వాలంటరీ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు డాక్టర్ శ్రీ డోల బాల వీరాంజనేయ స్వామి ప్రత్యేక దృష్టి సారించి మూలగుంటపాడు చైతన్య స్కూల్లో జరిగిన ఘటనపై విచారణకు ఆదేశించాలని ప్రజానీకం మంత్రి డాక్టర్ స్వామిని వేడుకుంటున్నారు,,, అదేవిధంగా.

ప్రకాశం జిల్లా టంగుటూరులో మహాత్మ జ్యోతి రావు పూలే బీసీ గురుకుల పాఠశాలలో గురువారం నాడు ఓ చిన్నపాటి ప్రమాదం ఇక్కడ చోటుచేసుకుంది ఐదవ తరగతి చదువుతున్న ఎం మధుసూదన్ అనే విద్యార్థి పై వేడి పాలు పడి తీవ్ర గాయాలు అయ్యాయి గాయపడిన విద్యార్థి నీ గురుకుల పాఠశాల సిబ్బంది హుటాహుటిన ఒంగోలు కిమ్స్ కు మెరుగైన వైద్యం కోసం తరలించారు. ఇక్కడ ఈ పిల్లవాడికి ఒంటిపై వేడిపాలు పడవలసిన పరిస్థితి ఎందుకు దాపురించింది గురుకుల పాఠశాల ఆవరణములో పిల్లల చేత వెట్టిచాకిరి చేయించుకుంటున్నారన్న ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి రాత నేర్చుకో నీ తలరాత మార్చుకో అని వారి వారి తల్లిదండ్రులు పిల్లలను నాలుగు అక్షరాలను నేర్పించి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసే విధముగా తల్లిదండ్రులు ఒకపక్క పిల్లలతో కష్టపడుతుంటే మరోపక్క గురుకుల పాఠశాల సిబ్బంది పిల్లల చేత పాఠశాల ఆవరణము లోపలే వంట గదుల వద్ద వెట్టి చాకిరి చేయించుకోవడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని ప్రజలు ఆరోపిస్తున్నారు 5వ తరగతి చదువుతున్న విద్యార్థిపై వేడిపాలు పడి గాయాలు పాలు అవ్వాల్సిన అవసరం ఏముంది కేవలం ఆ పిల్లవాడితో వంటగది పొయ్యి ప్రాంగణంలో పిల్లల చేత పాలు కాపిస్తున్నారు అన్న ఆరోపణలు బలముగా వినిపిస్తున్నాయని ప్రజలు చెప్పుకుంటున్నారు ఈ విషయం ఆ నోట ఈ నోటా పాకి జిల్లా వ్యాప్తంగా పై విషయం తెలియడంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రవేట్ ప్రభుత్వ పాఠశాలలో పిల్లలకు పూర్తిస్థాయిలో యాజమాన్యం సిబ్బంది నిర్లక్ష్యం వహించడం వల్లే ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయని సర్వత్ర విమర్శలు వెల్లితున్నాయి ఈ విషయం తెలుసుకున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రివర్యులు రాష్ట్ర సచివాలయం మరియు వాలంటరీ శాఖ మంత్రివర్యులు కొండపి తెలుగుదేశం పార్టీ సీనియర్ శాసనసభ్యుడు హ్యాట్రిక్ సాధించిన దేశం పార్టీ సీనియర్ శాసనసభ్యుడు డాక్టర్ శ్రీ డోలాబాల వీరాంజనేయ స్వామి పై రెండు ఘటనలపై తక్షణమే విచారణకు ఆదేశాలు ఇవ్వాలని పలువురు విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు విన్నపించుకుంటున్నారు ఏది ఏమైనప్పటికీ పై విషయాలపై విచారణ చేపట్టినట్లయితే వెలుగులోకి మరికొన్ని విషయాలు వస్తాయని ప్రజలు ఆరోపిస్తున్నారు

# ఉండి ఎమ్మెల్యే బుల్లోజర్ రాజకీయాలు ఆపాలి.

అభివృద్ధి ముసుగులో పేదల ఇళ్ళను కూల్చేస్తే చూస్తూ ఊరుకోం.
పేదలు ఇల్లు వల్ల కాలుష్యం వస్తుందో, పరిశ్రమలు, చెరువుల వలన వస్తుందా
మేం నిరూపిస్తాం. మీరు నిరూపించగలరా.?.
ఉండి ఎమ్మెల్యే రఘురామ కృష్ణంరాజుకి సిపిఎం
జిల్లా కార్యదర్శి జే.ఎన్.వి. గోపాలన్ సవాల్




భీమవరం నివాస్ న్యూస్ ప్రతినిధి ఫిబ్రవరి 20 అభివృద్ధి ముసుగులో పేదల ఇళ్లను తొలగించే బుల్డోజర్ రాజకీయాలను తక్షణం విరమించుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి జె ఎన్ వి గోపాలన్ డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక సిపిఎం జిల్లా కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి జే.ఎన్.వి గోపాలన్ మాట్లాడుతూ కాలుష్యం పెరుగుతుందనే కారణంతో కాలువలు, పంట బోదులు ప్రక్కన ఏళ్ల తరబడి నివసిస్తున్న పేదల ఇళ్ళను అత్యంత దౌర్జన్యంగా కూల్చివేయడం దారుణం అన్నారు. కనీసం నోటీసులు ఇవ్వకుండా పేదల ఇళ్ళకు కరెంట్ కనెక్షన్ తీసేయడం అన్యాయం అన్నారు. జిల్లాలో అసలు కాలుష్యం దేనివలన వస్తుందో సిపిఎం నిరూపిస్తోందని, ఉండి ఎమ్మెల్యే రఘురామకృష్ణం రాజు నిరూపించగలరా ప్రశ్నించారు. జిల్లాలోనే కాలుష్యం సమస్యలపై సిపిఎం పార్టీ అనేక దఫాలుగా పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహించిందని, ఎన్నో అక్రమ కేసులు బనాయించినా, నిర్బంధాలు విధించిన నికరంగా సిపిఎం పోరాడిందని గుర్తు చేశారు. ఆకివీడు మండలం ఐ భీమవరం నుంచి పాలకోడేరు మండలం ఏ ఎస్ ఆర్ నగర్ వరకు కాలుష్యం పేరుతో పేదల ఇళ్ళను కూల్చివేయడం సరికాదన్నారు. పేదల ఇల్లు వలెనే కాలుష్యం వస్తుందో, జిల్లాలో ఉన్న పరిశ్రమలు, ఆక్వా చెరువులు వలన కాలుష్యం వస్తుందో నిరూపించడానికి మేము సిద్ధమని, మీరు సిద్ధమా అని సవాల్ విసిరారు. అభివృద్ధి కొరకు చేసే పనులను సిపిఎం సమర్థిస్తుందని కానీ అభివృద్ధి పేరుతో పేదలను రోడ్లపాలు చేయాలని చూస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. గతంలో ఉండి నియోజకవర్గంలో చాలామంది ఎమ్మెల్యేలకు కనబడని కాలుష్యం ఈయనకే కనబడిందా అని ప్రశ్నించారు. నియోజకవర్గంలో భూస్వాముల డాన్స్ ప్రక్కనే పేదల ఇల్లు ఉండడమే తొలగింపుకు కారణమన్నారు. భూస్వాములు, పెత్తందారులకు భూమిని కట్టబెట్టడానికే పేదల ఎల్లను కూల్చేస్తున్నారని ఆరోపించారు. నిబంధనకు విరుద్ధంగా నియోజకవర్గంలో వేలాదిగా ఉన్న ఉప్పునీటి బోర్లు రఘురామ కృష్ణం రాజుకి కనపడదా అని ఎద్దేవా చేశారు. నిజంగా కాలుష్యం కోసం ఆలోచిస్తే ఉప్పునీటి బోర్లను రద్దు చేయాలి కదా అని అన్నారు. ఎమ్మెల్యేకు చిత్తశుద్ధి ఉంటే పెత్తందారులు ఆక్రమణంలో ఉన్న ప్రభుత్వ భూములు, పోరంబోకు భూములు, అసైన్డ్ భూముల వివరాలను వెలికి తీసి బహిరంగ పరచగలరా అని చాలెంజ్ విసిరారు ఈ విలేకరుల సమావేశంలో ఆయనతోపాటు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి వాసుదేవరావు, జిల్లా కమిటీ సభ్యులు జక్కం శెట్టి సత్యనారాయణ, సిపిఎం పాలపడేరు మండల కార్యదర్శి సేశపు ఆశ్రియ్య మరియు తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు తెరపై కళాత్మక చిత్రాలకు సారధి విశ్వనాథ్

## కళా తపస్వి సినీ యశస్వి కే విశ్వనాథ్ కు అఖిల భారత శోభన్ బాబు సేవా సమితి నివాళులు



భీమవరంనివాస్ న్యూస్ ప్రతినిధి, ఫిబ్రవరి 20 తెలుగు తెరపై కళాత్మక చిత్రాలకు సారథి కె.విశ్వనాథ్ అని, విశ్వనాథ్ సినిమాల గురించి మాట్లాడుకోవడం అంటే మన సంస్కృతి, కళల్ని పునశ్చరణ చేసుకోవడమేనని అఖిల భారత శోభన్ బాబు సేవా సమితి సభ్యులు భట్టిప్రోలు శ్రీనివాసరావు, బొండా రాంబాబు, పూడి శ్రీనివాస్ అన్నారు. కళా తపస్వి సినీ యశస్వి కే విశ్వనాథ్ జయంతి సందర్భంగా అఖిల భారత శోభన్ బాబు సేవా సమితి ఆధ్వర్యంలో నివాళులర్పించారు. విశ్వనాథ్ శోభన్ బాబుతో చెల్లెలి కాపురం, శారద, జీవన జ్యోతి, కాలం మారింది, చిన్ననాటి స్నేహితులు తదితర చిత్రాలను తీశారని అన్నారు. భౌతికంగా ఆయన మన నుంచి దూరమైనా విశ్వనాథ్ సముపార్జించుకున్న కీర్తిప్రతిష్టలు ఆచంద్రతారార్కం ప్రభవిస్తూనే ఉంటాయని, ఆయన సినిమాల ద్వారా చాటిన విలువలు రాబోవు తరాల్ని కూడా ప్రభావితం చేస్తాయన్నారు. విశ్వనాథ్ సినిమాల్లో హీరోలు విలన్లు ఉండరని, కళ, సంస్కృతి, నృత్యం శ్వాసగా బతికే ఉదాత్తులు, సామాజిక అంతరాల మధ్య నలిగే మనుషులే కనిపిస్తారని అన్నారు. గతంలో భీమవరంలో చైతన్య భారతి సంగీత, నృత్య, నాటక పరిషత్ కి విచ్చేసిన శ్రీ విశ్వనాథ్ ను స్వయంగా సత్కారించుకున్నామని దాసరి అప్పారావు, ఎమ్. సుధాకర్ బాబు , బి. బాలసుబ్రమణ్యం, టి. సాయి కామరాజు, టి. వీర ప్రసాద్, కుర్ర రాంబాబు, ఎస్. ఎన్. రావు, యు. విజయ్ ఆనాటి జ్ఞాపకాలను నెమరవేసుకుని నివాళులర్పించారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ బూత్ లను పరిశీలించిన తాహసిల్దార్ .వేణుగోపాలరావు




మాచవరం నివాస్ న్యూస్ ప్రతినిధి ఫిబ్రవరి 20 మాచవరం మండలంలో ఈనెల 27వ తేదీన జరగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో జిల్లా పరిషత్ హైస్కూల్లో ఏర్పాటు చేస్తున్న పోలింగ్ బూత్ లను మండల తహసిల్దార్ వేణుగోపాలరావు పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాచవరం మండలంలో మొత్తం 809 మండి ఓటర్లు ఉన్నారని ఇప్పటికే ఆయా గ్రామాల్లో ఓటర్లను గుర్తించి వారికి బిఎల్ఓ ల ద్వారా ఓటర్ స్లిప్పులను పంపిణీ చేశామన్నారు ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నామన్నారు ఈ కార్యక్రమంలో ఆర్ఐ కోటేశ్వరరావు సర్వేర్ సాల్మన్ రాజ్ డిటి స్రవంతి బిఎల్వోలు విఆర్వోలు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు

# యువత క్రీడల్లో రాణించాలి : గంటా



ఆనందపురం నివాస్ న్యూస్ ప్రతినిధి ఫిబ్రవరి 20 మండలంలోని పెద్దిపాలెం ఎంఎస్కె ప్రసాద్ క్రీడా మైదానంలో మరుపిళ్ళ బంగారునాయుడు( బాబ్జీ) జ్ఞాపకార్థం ఆయన కుమారుడు మరుపిళ్ల.సాయిజ్ఞానేశ్వర్ పది రోజులుగా నిర్వహిస్తున్న క్రికెట్, వాలీబాల్, కబడ్డీ పోటిలు ముగిసాయి. క్రికెట్లో 15జట్లు పాల్గొనగా, దుక్కవానిపాలెం జట్టు విజేతగా నిలవగా, ఓనంపేట రన్నరప్గా, మూడోస్థానంలో పెద్దిపాలెం జట్టు నిలిచింది. విజేతలకు భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు నగదుతోపాటు షీల్డ్లను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గంటా మాట్లాడుతూ యువత క్రీడల్లో రాణించాలన్నారు క్రీడల ద్వారా మానసిక శారీరక ఆరోగ్యం కలుగుతుందన్నారు. క్రీడల్లో రాణించిన వారికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు.

# రైతు విశిష్ట సంఖ్య కొరకు పట్టాదారు పాసుబుక్కు 1బి ఆధార్ అనుసంధానం...




బెల్లంకొండ నివాస్ న్యూస్ ప్రతినిధి ఫిబ్రవరి 20 బెల్లంకొండ మండలం ఎమ్మాజీగూడెం, మన్నెసుల్తాన్ పాలెం గ్రామాలలో జరిగిన పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా రబీలో వేసిన వరి పంటను వ్యవసాయ అధికారి డి క్రిష్ణయ్య పరిశీలించడమైనది.వరి పంట లో ఆకుచుట్టు పురుగు నివారణకు గాను క్లోరోపైరిఫాస్ 500 లేదా కార్టాఫ్ హైడ్రో క్లోరైడ్ 400 గ్రాములు ఎకరాకు చొప్పున పిచికారి చేసుకోవాలనిసూచించడం అయినది. కంది కనీస మద్దతు ధరకు అమ్ముకొదలసిన రైతు సోదరులు గ్రామరైతు సేవా కేంద్ర సిబ్బందిని సంప్రదించి నమోదు చేసుకోవాలని, తేమ 12 శాతం వరకు అనుమతించ బడును కావున తేమ శాతం రైతు సేవా కేంద్రాల్లో పరీక్ష చేయించుకోవాలని తెలపడం అయినది. రైతు సోదరులు వారి విశిష్ట సంఖ్య కొరకు పట్టాదారు పాసుబుక్ / 1బి, ఆధార్, ఆధార్ కు అనుసంధానం అయిన మొబైల్ నంబర్, మొబైల్ తో గ్రామం లోని రైతు సేవా కేంద్ర సిబ్బందిని సంప్రదించాలని తెలపడం జరిగినది.ఈ కార్యక్రమంలో గ్రామ ఉద్యాన సహాయకులు ఎం. సాయికిరణ్ మరియు ఆయా గ్రామ రైతులు పాలుగోన్నారు - వ్యవసాయ అధికారి బెల్లంకొండ

# మాచవరంలో వైభవంగా భద్రావతి సమేత భావన రుషి స్వామి వారి 16 రోజుల పండుగ వేడుకలు



మాచవరం నివాస్ న్యూస్ ప్రతినిధి ఫిబ్రవరి 20 మాచవరంలోని శ్రీ భద్రావతి సమేత భావనాలుసి స్వామి వారి కళ్యాణ వేడుకలు ఈనెల 4వ తేదీన నిర్వహించారు ఈ సందర్భంగా బుధవారం రాత్రి స్వామివారి 16 రోజుల పండుగ వైభవంగా నిర్వహించారు . ఆలయ ప్రాంగణంలో బద్రావతి సమేత భావనరసి స్వామి వారిని ప్రత్యేక ఉయ్యాలలో ఏర్పాటుచేసి దేవస్థాన అధ్యక్షులు పులిపాటి చిన్న భాస్కరరావు దంపతులుపవళింపు సేవా కార్యక్రమాలు నిర్వహించారు అనంతరం ఆలయంలో ప్రత్యేక భజన కార్యక్రమం ఏర్పాటు చేశారు భక్తులకు ఉచిత ప్రసాదాలు అందజేశారు ఈరోజుతో స్వామివారి కళ్యాణ వేడుకలు ముగింపు కార్యక్రమం నిర్వహించామని దేవస్థాన అధ్యక్షులు పులిపాటి చిన్న భాస్కరరావు తెలిపారు

# ఘనంగా హిందీ భాషా దినోత్సవం





వేటపాలెం :నివాస్ న్యూస్ ప్రతినిధి ఫిబ్రవరి 20 మండల పరిధిలోని పందిళ్ళపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్ లో హిందీ భాషా ఉత్సవాన్ని బుధవారం నిర్వహించారు. ఉపాధ్యాయులు శంఖం లలితా పరమేశ్వరి, బుద్ధి ప్రసన్నాంజనేయులు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 6 నుంచి 9వ తరగతి చదువుతున్న విద్యార్థులకు స్టోరీ టెల్లింగ్, గేయాలు, కవితలు, దోహాలు చక్కని అభినయం తో ప్రదర్శించి అందరినీ ఆకట్టుకున్నారు. 6వ ,9 వ తరగతి విద్యార్థులు యామిని, కోమలి, ఊహశ్రీ, శాంత కుమారి, జస్మిత, షణ్ముఖేశ్వర్ హిందీలో దేశభక్తి, జాతీయ సమైక్యత, హిందీ భాష యొక్క గొప్పతనం గురించి అభినయం ద్వారా గీతాలు ఆపలించారు. తొమ్మిదవ తరగతి విద్యార్థినులు తేజస్విని, బాంధవ్య, బిందు శ్రీలత మన దేశ అధికార హిందీ భాష యొక్క గొప్పతనాన్ని గురించి గేయాల , కవితల ద్వారా వివరించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు మెడబలిమి శేఖరరావు మాట్లాడుతూ పిల్లలకు తరగతి గదులలో బోధన అభ్యసన ప్రక్రియలు చేపట్టడంతో పాటు, అప్పుడప్పుడు స్వేచ్ఛాయుత వాతావరణంలో వారందరినీ ఒకే చోట సమావేశపరిచి పండుగ వాతావరణాన్ని కల్పించాలన్నారు. దీంతో విద్యార్థులు ఉత్సాహంతో, ఒకరితో మరొకరు పోటీ పడుతూ తమలో దాగి ఉన్న వివిధ రకాల అంతర్గత శక్తులు, నైపుణ్యాలు వెలికితీయటానికి, వారి సమగ్ర మూర్తిమత్వ వికాసానికి ఎంతగానో దోహదపడతాయని తెలిపారు. హిందీ పాధ్యాయురాలు శంఖం లలితా పరమేశ్వరి మాట్లాడుతూ స్వాతంత్రోద్యమంలో దేశంలో వివిధ ప్రాంతాల్లో ఉన్న ప్రజలందరినీ ఏకం చేయడానికి ఎంతగానో హిందీ భాష దోహదపడినట్లు తెలిపారు. ప్రధానంగా దక్షిణ భారత దేశ ప్రజలు ఉన్నత చదువులకు, ఉద్యోగ నిర్వహణ కోసం దేశంలోని వివిధ ప్రాంతాలకు వెళ్ళవలసి వచ్చినప్పుడు, పిల్లలందరూ హిందీ భాష పై పట్టు సాధించినట్లయితే, జీవితంలో స్థిరపడటంతో పాటు, భాషా భేదాలు తగ్గి, జాతీయ సమైక్యత పెరుగు తుందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు, ఆంగ్ల, గణిత, సైన్సు, సోషల్, వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. చెరుకుపల్లి : ప్రతి ఒక్కరూ హిందీ భాష నేర్చుకోవాలని, దేశ అధికార భాష హిందీ నేర్చుకోవడం ద్వారా దేశంలో ఎక్కడికైనా వెళ్లి మనుగడ సాగించ వచ్చునని గుల్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె.కవిత తెలిపారు. ఫిబ్రవరి 19 హిందీ భాషా దినోత్సవం సందర్భంగా గుల్లపల్లి హైస్కూల్లో విర్థులకు పలు కార్యక్రమాలు నిర్వహించారు. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు వివిధ అంశాలలో పోటీలు, కథలు, బాల గేయాలు, పద్యాలు, బోధనోపకరాల ప్రదర్శన, పాటల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇన్ఛార్జి ప్రధానోపా ధ్యాయులు వి.శ్రీను, ఉపాధ్యాయులు ఎ.మాధవి, టి.అనుపమ పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులను చేర్పించాలి

చీమకుర్తి:నివాస్ న్యూస్ ప్రతినిధి, ఫిబ్రవరి 20.అంగన్వాడీ పాఠశాలల్లో పిల్లలను చేర్చేందుకు ఏప్రిల్ నెలలోనే ఇంటింటి క్యాంపెయిన్ నిర్వహించాలని డిప్యూటీ డీఈవో చంద్రమౌళీశ్వరరావు పేర్కొన్నారు. బుధవారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న జ్ఞాన జ్యోతి శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన అంగన్వాడి కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. శిక్షణ పూర్తి చేసుకున్న కార్యకర్తలకు శిక్షణ అంతరం సర్టిఫికెట్లు అందజేస్తారని, వాటితో అంగన్వాడీలకు ఎంతో మేలు చేకూరుతుందని పేర్కొన్నారు. శిక్షణతో అంగన్వాడీ పాఠశాలలు బలోపేతం అవుతాయన్నారు. అంగన్వాడీ కార్యకర్తలు శిక్షణను సద్వినియోగం చేసు కోవాలని కోరారు. ఎంఈవో కె.శివాజీ మాట్లాడుతూ శిక్షణ సమర్థవంతంగా పూర్తి చేసుకోవాలని, దానికి అయ్యే అన్ని సౌకర్యాలను కల్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్పీలు చిన్నస్వామి, అర్జున్ రావు, దేవసేన, క్లస్టర్ చైర్మన్ సుబ్రహ్మణ్యం, అంగన్వాడీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.యర్రగొండపాలెం: యర్రగొండపాలెం పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అంగన్వాడీ కార్యకర్తలకు ఆరు రోజుల పాటు జరిగే జ్ఞాన జ్యోతి శిక్షణ కార్యక్రమాన్ని బుధవారం రెండో రోజుకు చేరుకున్నాయి.

# ఈ-శ్రమ్ పోర్టల్‌లో నమోదు చేయాలి



పాడేరు: నివాస్ న్యూస్ ప్రతినిధి అసంఘటిత కార్మికులను ఇ శ్రమ పోర్టల్‌లో నమోదు చేయాలని జాయింట్ కలెక్టర్ ఎం.జె. అభిషేక్ గౌడ్ సూచించారు. అసంఘిత కార్మికులకు సామాజిక భద్రత కల్పించాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ఇ శ్రమ పోర్టల్ అందుబాటులోకి తీసుకుని వచ్చిందన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో కార్మికశాఖ, ఐసిడిఎస్ జిల్లా విద్యాశాఖ, జిల్లా పరిశ్రమ శాఖ, జిల్లా నీటి యాజమాన్య సంస్థ, డి.ఆర్.డి.ఏ, పంచాయతీరాజ్, వ్యవసాయ శాఖ, గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వివిద శాఖలలో విధులు నిర్వహిస్తున్న కార్మికులను ఇ శ్రమలో నమోదు చేసి కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రయోజనాలను అందించాలన్నారు. ప్రమాద వశాత్తు మరణించిన కార్మికులకు రూ. 2 లక్షలు, పూర్తి అంగవైకల్యం కలిగిన వారికి రూ. 2 లక్షలు, పాక్షికక అంగ వైకల్యం పొందిన వారికి రూ.1 లక్ష బీమా సౌకర్యం పొందవచ్చని అన్నారు. వ్యవసాయ కార్మికులు, ఆశా వర్కర్లు, వలస కార్మికులు, ఇళ్లు, దుకాణాలలో పనిచేసే కార్మికులు, కొరియర్ బార్సు, తోపుడు బండి వర్తకులు, మత్స్య కార్మికులు, పాల వ్యాపారులు, చేతవృత్తుల పరివారు. భవన నిర్మాణ కార్మికులు, ఉపాధి హామీ కూలీలు, జీపులు ఆటో డ్రైవర్లు, ఇపిఎఫ్, ఇఎస్ఐ లేని కార్మికులను ఇ శ్రమలో నమోదు చేయాలని చెప్పారు. మీ సేవా కేంద్రాలు, దగ్గరలో ఉన్న గ్రామ సచివాలయం నమోదు చేసుకోవచ్చని చెప్పారు. జిల్లా అధికారులు ఆయా శాఖలలో విధులు నిర్వహిస్తున్న అసంఘటిత కార్మికులను ఇ శ్రమ పోర్టల్ లో నమోదు చేయాలని సూచించారు. మార్చి 31వ తేదీలోగా ఇ శ్రమ నమోదు ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్మిక శాఖ అధికారి టి. సుజాత, జిల్లా విద్యాశాఖాధికారి పి.బ్రహ్మాజీరావు, జిల్లా వ్యవసాయాధికారి ఎస్. బి. ఎస్.నంద్, ఐసిడి ఎస్ పిడి ఎన్.సూర్యలక్ష్మి, గ్రామీణ నీటి సరఫరా విభాగం ఇఇ కె.జవహార్ కుమార్, పంచాయతీ రాజ్ ఇఇ టి.కొండయ్య పడాల్, సహాయ కార్మిక అధికారి సూర్యనారాయణ పాల్గొన్నారు.

# బయ్యవరం గ్రామంలో రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదు కార్యక్రమం.





క్రోసూరు నివాస్ న్యూస్ ప్రతినిధి ఫిబ్రవరి 20. బయ్యవరం గ్రామంలో రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదు కార్యక్రమం పై రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి, క్రోసూరు పాల్గొని మాట్లాడుతూ ఈ సంవత్సరం నుండి వ్యవసాయ శాఖ ద్వారా రైతులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే వివిధ పథకాలను పారదర్శకంగా మరియు సులభతరంగా చేయడం కోసం వెబ్ ల్యాండ్ లో పొలం కలిగి ఉన్న ప్రతి ఒక్క రైతుకు "విశిష్ట గుర్తింపు సంఖ్య" ను ఇస్తున్నట్లు తెలియజేశారు. ఈ సంఖ్య కలిగిన రైతులకు మాత్రమే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసే పథకాలు అనగా.పీ.ఎం. కిసాన్, పంటరుణాలపై వడ్డీ రాయితీ, క్రాప్ ఇన్సూరెన్స్, ఇన్ పుట్ సబ్సిడీ, అన్నదాత సుఖీభవ, రాయితీపై యంత్ర పరికరాలు మరియు సూక్ష్మ నీటి సేద్య పరికరాలు మొదలగు పథకాల లబ్ది చేకూరుతుందని తెలియజేశారు. కావున, రైతులందరూ వారి యొక్క గ్రామాలలోని రైతు సేవా కేంద్ర సిబ్బందిని సంప్రదించి విశిష్ట గుర్తింపు సంఖ్యను పొందవలసిందిగా తెలియజేశారు. ప్రత్యేక గుర్తింపు సంఖ్యను పొందుటకు రైతు ఈ క్రింద తెలిపిన పత్రాలతో రైతు సేవా కేంద్ర సిబ్బందిని సంప్రదించవలసి ఉంటుంది.

1.పట్టాదారు పాస్ పుస్తకం జిరాక్స్ కాపీ (లేదా) 1బి కాపీ.

2.ఆధార్ కార్డు జిరాక్స్ కాపీ.

3.ఆధార్ నంబర్ కు లింకు అయిన ఫోను.

విశిష్ట గుర్తింపు సంఖ్య మంజూరు కొరకు రైతు యొక్క ఆధార్ నంబర్ నకు లింకు అయిన ఫోన్ నకు 3సార్లు ఓటిపి వస్తుంది. కనుక, రైతులు వారి యొక్క ఆధార్ నెంబర్ కు లింకు అయిన ఫోన్ ను తప్పకుండా రైతు సేవా కేంద్ర కేంద్రానికి వెళ్లేటప్పుడు తప్పకుండా వారి వెంట తీసుకొని వెళ్ళవలెను. ఈ విశిష్ట గుర్తింపు సంఖ్య పొందుటకు ప్రభుత్వం ఈనెల చివరి దాకా గడువు గా నిర్ణయించింది. కనుక, రైతులు వీలైనంత త్వరగా రైతు సేవా కేంద్ర సిబ్బందిని సంప్రదించి ప్రత్యేక గుర్తింపు సంఖ్యను పొందే విషయంలో వ్యవసాయ శాఖకు సహకరించవలసిందిగా కోరడం జరిగింది. ఈకార్యక్రమంలో రైతు సేవా కేంద్ర సిబ్బంది బి. హరికృష్ణ మరియు రైతులు పాల్గొన్నారు.

# అరణియార్ అభివృద్ధి పనులు వేగవంతం చేయండి



పిచ్చాటూరు (తిరుపతి జిల్లా):నివాస్ న్యూస్ ప్రతినిధి పిచ్చాటూరు అరణియార్ ప్రాజెక్టు పై జరుగుతున్న పర్యాటక అభివృద్ధి, ఆధునికీకరణ పనులను వేగవంతం చేయాలని ఇరిగేషన్ ఎస్ఈ వేంకటేశ్వర్ రాజు స్థానిక అధికారులకు సూచించారు. అరణియార్ ఆధునికీకరణకు రూ.35 కోట్లు నిధులతో పనులు ప్రారంభమై ఏడు సంవత్సరాలు గడుస్తున్నా పనులు పూర్తి చేయకపోవడం, దీనితో పాటు తుడా నిధులు రూ.1.85 కోట్లతో జరుగుతున్న టూరిజం పనులు సైతం వేగవంతం చేయాలని ఎమ్మెల్యే కోరారు. ఈ నేపథ్యంలో పిచ్చాటూరు నీటి పారుదల శాఖ సూపరిండెంట్ ఇంజనీర్ వేంకటేశ్వర్ రాజు గురువారం అరణియార్ ప్రాజెక్టును సందర్శించి రూ.35 కోట్ల జైకా నిధులతో చేపడుతున్న ఆధునికీకరణ పనులు జాప్యంపై ఆరా తీశారు. అక్కడ నుండి పర్యాటక అభివృద్ధి పనులను ఎస్ఈ పరిశీలించి అక్కడే ఉన్న ఇరిగేషన్ ఈఈ మదన గోపాల్, డీఈ రామచంద్ర మూర్తి, ఏఈలు లోకేశ్వర్ రెడ్డి, మురళీ మోహన్ ల ద్వారా వివరాలు సేకరించారు. పనులు వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలంటే తీసుకోవలసిన చర్యలపై వారితో సమాలోచన చేశారు. పూర్తి నివేదికను జిల్లా కలెక్టర్ కు, ఇరిగేషన్ శాఖ ఉన్నతాధికారులకు నివేదించనున్నట్లు ఆయన వెల్లడించారు.

# ముక్కులు మూసుకోవలసిందే



చందాపురం గ్రామ పంచాయతీ సర్పంచి ఎక్కడ

ఎన్టీఆర్ :నివాస్ న్యూస్ ప్రతినిధి ప్రజలు దుర్గంధపు వాసన భరించలేక ముక్కులు మూసుకుంటున్నారు. చెత్త చెదారం ఎక్కడపడితే అక్కడ వేస్తున్నారు. సచివాలయం కార్యాలయంలోనే పిచ్చి కంప పెరిగిపోయింది. డ్రెయినేజీలు అద్వాన్నంగా వున్నాయి. పూడిక తీయక మురుగు కంపు కొడుతుంది. నెల రోజుల పాటు డ్రైనేజీలలో పూడిక తీయించచటంలో పారిశుధ్య సిబ్బంది ముందుకు రావడం లేదని తెలిసింది. పంచాయతీ కార్యదర్శి అందుబాటులో వుండటం లేదు. చందాపురం గ్రామానికి పంచాయతీ కార్యదర్శి ఎవ్వరూ ఎక్కడ వుంటున్నారు. ఎప్పుడూ వస్తున్నారో అర్థం కాక గ్రామస్థులు ఇబ్బందులు పడుతున్నారు. ఇన్ చార్జ్ లే పంచాయతీ కార్యదర్శి గా అప్పుడప్పుడు వచ్చి వెళ్లుచున్నారు. గ్రామంలో రెండు వేలకు జనాభా వున్నారు. వీధి లైట్లు అంతంత మాత్రంగానే వెలుగుతున్నాయి. సిసి రోడ్డు నిర్మాణం లలో నాణ్యత లోపాలు దర్శమిస్తున్నాయి. గత ప్రభుత్వ హయాంలో వేసిన సిసి రోడ్డు పగల్లు వస్తున్నాయి. గ్రామ మంచి బోర్లు పని చేయటం లేదు. రక్షిత మంచి నీరు ఎప్పుడో ఒకసారి వస్తుండటంతో ప్రజలు దాహార్తితో అలమటిస్తున్నారు.

చందాపురం గ్రామ పంచాయతీ సర్పంచి గెలిచిన తర్వాత అరుదుగా కనిపించారు. సర్పంచి భర్త ఉద్యోగం హైదరాబాద్ లో వుండటంతో సర్పంచి కూడా అక్కడే వుంటున్నట్టు సమాచారం.పండుగసమయంలోఅప్పుడప్పుడు వచ్చి వెల్లుతున్నట్టు సమాచారము. గ్రామంలో అభివృద్ధి లో మూడు అడుగులు వెనక్కి వెళ్లినట్లు కనిపిస్తుంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి చందాపురం గ్రామ పంచాయతీ పరిధిలోని పారిశుధ్య మెరుగుదలకు చర్యలు తీసుకోవాలని, ప్రజలు కోరుతున్నారు.

# చికెన్‌పై అపోహలను తొలగించాలి : కలెక్టర్

గుంటూరు :నివాస్ న్యూస్ ప్రతినిధి ఇతర జిల్లాల్లో బర్డ్‌ఫ్లూ నేపథ్యంలో చికెన్ వినియోగంపై ప్రజల్లోని ఆందోళనలు, అపోహలు తొలగించేలా పశుసంవర్ధకశాఖ, పౌల్ట్రీ ఫార్మర్స్ సమన్వయంతో అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి ఆదేశించారు. ఈ అంశంపై కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో పశు సంవర్ధక శాఖాధికార్లు, ఏపీ పౌల్ట్రీ ఫార్మర్స్ ఫెడరేషన్ సభ్యులతో సమావేశమయ్యారు. అధికారులు, సభ్యులు కలెక్టర్‌కు పలు అంశాలను వివరించారు. జిల్లాలోని పౌల్ట్రీ ఫామ్స్‌లో బర్డ్‌ఫ్లూకు సంబంధించి ఇప్పటి వరకు కేసులేమీ నమోదు కాలేదని, కోళ్లకు బర్డ్‌ఫ్లూ సోకకుండా ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం ఫౌల్ట్రీ ఫారమ్స్‌లో బయోసేఫ్టీ ప్రొటోకాల్స్ అమలవుతున్నాయని చెప్పారు. రాష్ట్రంలో బర్డ్‌ఫ్లూ సోకిన ప్రాంతాల్లో కిలో మీటరు పరిధిలోని పౌల్ట్రీపారమ్స్‌లోని కోళ్లను పూర్తిగా నాశనం చేయటంతోపాటు, 10 కిలోమీటర్ల పరిధిలోని పౌల్ట్రీఫారమ్స్‌లోని కోళ్ల రవాణాను పూర్తిగా నిలిపి వేశారన్నారు. ప్రస్తుతం బర్డ్‌ఫ్లూ పరిస్థితి అదుపులో ఉన్నా సోషల్ మీడియాలో వస్తున్న అసత్య ప్రచారం వల్ల చికెన్, కోడిగ్రుడ్లు వినియోగం గణనీయంగా పడిపోయిందని తెలిపారు. చికెన్, క్రోడిగుడ్లు పూర్తిగా ఉడికించటం వల్ల వైరస్‌లు నాశనం అవుతాయని, వాటిని తినటం వల్ల వైరస్ సోకదని, సురక్షితమని వైద్యులు నిర్ధారించారని తెలిపారు.

# ఫుల్ మూన్ నైట్‌లో సుప్రీతా హై గ్లామర్ ట్రీట్!



సురేఖ వాణి కూతురు సుప్రీత నాయుడు ఇటీవల తన ట్రావెల్ డైరీ నుంచి మరికొన్ని స్టన్నింగ్ ఫోటోలను షేర్ చేస్తూ నెటిజన్లను ఆకర్షిస్తోంది. సురేఖ వాణి కూతురు సుప్రీత నాయుడు ఇటీవల తన ట్రావెల్ డైరీ నుంచి మరికొన్ని స్టన్నింగ్ ఫోటోలను షేర్ చేస్తూ నెటిజన్లను ఆకర్షిస్తోంది. ఫుల్ మూన్ నైట్ పార్టీ వేదికగా తీసుకున్న ఈ గ్లామరస్ ఫోటోలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. సుప్రీత తాజాగా పింక్ కలర్ బోల్డ్ అవుట్‌ఫిట్‌లో తన స్టైల్‌ను ప్రదర్శిస్తూ ఘాటైన లుక్‌తో మెరిసింది. ఈ ఫోటోల్లో సుప్రీతా అద్భుతమైన బీచ్ లొకేషన్‌లో కనబడుతూ స్టన్నింగ్ లుక్‌తో ఫ్యాషన్ స్టేట్మెంట్ ఇస్తోంది. బ్యాక్‌గ్రౌండ్‌లో ఫుల్ మూన్ పారడైజ్ ఫైర్ లెటర్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుండగా, ఆమె తన లుక్‌ను మరింత హైలైట్ చేస్తోంది. ఆమె మిడ్రిఫ్ కటౌట్ డ్రెస్, లూస్ హెయిర్, సింపుల్ యాక్సెసరీస్ సుప్రీత అందాన్ని మరింత ఎలివేట్ చేశాయి. బీచ్ పార్టీ మూడ్‌లో తన స్టైల్‌ను ప్రదర్శించిన సుప్రీతా, కాంప్లిమెంట్ గా సాండల్స్, మినిమల్ జ్యువెలరీతో కాస్ట్యూమ్‌ను ఎలిగెంట్‌గా మేనేజ్ చేసింది. వేడుక వాతావరణాన్ని మరింత హాట్‌గా మార్చేలా ఈ ఫోటోషూట్ ఉందని అభిమానులు కామెంట్లు పెడుతున్నారు. ఫుల్ మూన్ నైట్‌లో సుప్రీతా అందం, గ్లామర్ ఒక కొత్త డైనమిక్‌ను సృష్టించాయి. సురేఖ వాణి కూతురిగా మాత్రమే కాకుండా, సుప్రీత తన ప్రత్యేక గుర్తింపు కోసం ప్రయత్నిస్తోంది. ఇన్‌స్టాగ్రామ్‌లో స్టన్నింగ్ లుక్స్ షేర్ చేస్తూ, నెటిజన్లను రంజింపజేస్తోంది. ఆమె స్టైల్ సెన్స్, గ్లామర్ డోస్‌ను అభిమానులు విపరీతంగా ఆస్వాదిస్తున్నారు.

# కింగ్ డమ్ తర్వాత.. కథ వేరే లెవెల్ అట..!



ఇక ఇదిలా ఉంటే కింగ్ డమ్ సినిమా తర్వాత సినిమాలు కూడా విజయ్ దేవరకొండ నెక్స్ట్ లెవెల్ ప్లానింగ్ తో వస్తున్నట్టు తెలుస్తుంది. యూత్ లో సూపర్ ఫాలోయింగ్ ఉన్న విజయ్ దేవరకొండ తన రౌడీ ఫ్యాన్స్ ని అలరించడానికి రకరకాల ప్రయత్నాలు చేస్తున్నాడు. లాస్ట్ ఇయర్ ఫ్యామిలీ స్టార్ సినిమా ఫెయిల్యూర్ తో ఆలోచనలో పడ్డ విజయ్ దేవరకొండ ఇక మీదట పరుగెత్తాల్సిందే అని ఫిక్స్ అయ్యాడు. ఈ క్రమంలోనే గౌతం తిన్ననూరి డైరెక్షన్ లో కింగ్ డమ్ సినిమా చేస్తున్నాడు. ఈ సినిమా విషయంలో మేకర్స్ ఎంత పెద్ద స్కెచ్ లో ఉన్నారన్నది రీసెంట్ గా వచ్చిన టీజర్ చూస్తే అర్థమవుతుంది. మాటల్లేవ్ మాట్లాడుకోడాల్లేవ్ ఇన్నాళ్లకు విజయ్ దేవరకొండ స్టామినాకు తగిన సినిమా పడిందని ఫ్యాన్స్ అనుకుంటున్నారు. కింగ్ డమ్ సినిమా చాలా పెద్ద కథగానే ఉండబోతుంది. సితార ఎంటర్టైన్మెంట్స్ ఈ సినిమాను ఎక్కడ కాంప్రమైజ్ కాకుండా తెరకెక్కిస్తున్నారు. ఇక ఇదిలా ఉంటే కింగ్ డమ్ సినిమా తర్వాత సినిమాలు కూడా విజయ్ దేవరకొండ నెక్స్ట్ లెవెల్ ప్లానింగ్ తో వస్తున్నట్టు తెలుస్తుంది. కింగ్ డమ్ తర్వాత రవికిరణ్ కోలా డైరెక్షన్ లో సినిమా చేస్తున్నాడు విజయ్ దేవరకొండ. సూపర్ హిట్ మూవీ ప్రస్తుతం ఈ సినిమాకు సంబందించిన కాస్టింగ్ ని కొత్త వాళ్లని ఎంపిక చేసేలా ఆడిషన్స్ నిర్వహిస్తున్నారు. ఈ సినిమా కూడా తెలంగాణా బ్యాక్ డ్రాప్ లో విలేజ్ డ్రామాగా రాబోతుందని తెలుస్తుంది. ఇది కూడా పక్కా మాస్ సినిమాగా వస్తుందని టాక్. ఇక ఈ సినిమా తర్వాత శ్యామ్ సింగ రాయ్ డైరెక్టర్ రాహుల్ సంకృత్యన్ డైరెక్షన్ లో కూడా విజయ్ దేవరకొండ సినిమా రాబోతుంది. విజయ్ తో ఆల్రెడీ టాక్సీవాలా తీసి సక్సెస్ అందుకున్న రాహుల్ ఈసారి ఒక పీరియాడికల్ కథతో వస్తున్నట్టు తెలుస్తుంది. సో కింగ్ డమ్ తో మొదలవుతున్న విజయ్ మాస్ విధ్వంసం రాబోయే సినిమాలన్నిటికీ కొనసాగించేలా ఉన్నాడని తెలుస్తుంది. విజయ్ దేవరకొండ చేస్తున్న ఈ సినిమాల మీద ఫ్యాన్స్ కూడా సూపర్ ఎగ్జైటెడ్ గా ఉన్నారు. సినిమా నిర్మిస్తున్న ప్రొడక్షన్స్ కూడా విజయ్ దేవరకొండ రేంజ్ పెంచేలా బడ్జెట్ విషయంలో కాంప్రమైజ్ అవ్వట్లేదని తెలుస్తుంది. మరి విజయ్ దేవరకొండ ఏం చేస్తాడన్నది చూడాలి. కింగ్ డమ్ లో విజయ్ సరసన భాగ్య శ్రీ బోర్స్ నటిస్తుంది. రవికిరణ్ ఇంకా రాహుల్ సినిమాలో హీరోయిన్స్ ఎవరన్నది కూడా తెలియాల్సి ఉంది.

# కెరీర్లో ఏదీ ప్లాన్ చేసుకోలేదంటున్న సేతుపతి




గతేడాది విడుదలై-2తో ప్రేక్షకుల ముందుకొచ్చిన మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతి ఆ సినిమాతో తమిళనాడులో మంచి హిట్టే అందుకున్నాడు. గతేడాది విడుదలై-2తో ప్రేక్షకుల ముందుకొచ్చిన మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతి ఆ సినిమాతో తమిళనాడులో మంచి హిట్టే అందుకున్నాడు. కానీ తెలుగులో మాత్రం విడుదల2 మూవీకి అనుకున్నంతగా ఆదరణ దక్కలేదు. ప్రస్తుతం సేతుపతి ఏస్, ట్రైన్ అనే రెండు సినిమాలు చేస్తున్నాడు. ఈ రెండు సినిమాలపై భారీ అంచనాలే ఉన్నాయి. రీసెంట్ గా విజయ్ సేతుపతి ఓ కాలేజ్ ఈవెంట్ కు చీఫ్ గెస్టుగా హాజరై పలు ముఖ్య విషయాలను విద్యార్థులకు సూచించాడు. అందరూ సోషల్ మీడియాతో జాగ్రత్తగా ఉండాలని, ఎందుకంటే మీ మనసుని టార్గెట్ గా చేసుకుని అనవసరమైన కంటెంట్ ను అందులో పోస్ట్ చేస్తారని, చూసిన ప్రతీ దాన్నీ నమ్మొద్దని, తెలివిగా ఆలోచించి ముందడుగు వేయాలని విద్యార్థులకు సూచించాడు సేతుపతి. సమయం ఎంతో విలువైనదని, ఆ విలువైన సమయం గడిచిన తర్వాత మాత్రమే మనకు దాని విలువ తెలుస్తోందని, అందుకే కుదిరినంత వరకు సమయాన్ని సద్వినియోగం చేసుకోమని సూచించిన సేతుపతి, జీవితం ఎంతో అద్భుతమైనదని, దాన్ని సంతోషంగా మాత్రమే గడపమని విద్యార్థులకు సలహా ఇచ్చాడు. ఈ సందర్భంగా కొంతమంది విద్యార్థులు మీరు అజిత్ తో కలిసి ఎప్పుడు నటిస్తారని సేతుపతిని అడగ్గా దానికి సమాధానంగా, అజిత్ చాలా మంచి వ్యక్తి అని, గతంలో తామిద్దరూ కలిసి నటించే అవకాశం వచ్చినప్పటికీ కొన్ని కారణాల వల్ల ఆ సినిమా ముందుకెళ్లలేదని, ఆయనతో కలిసి నటించే ఛాన్స్ కోసం తాను కూడా ఎదురుచూస్తున్నట్టు విజయ్ సేతుపతి తెలిపాడు. ఇక తన కెరీర్లో ఇప్పటివరకు ఏదీ ప్లాన్ చేసుకోలేదని, తనకు వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ ముందుకెళ్లడం మాత్రమే తనకు తెలుసని సేతుపతి తెలిపాడు.

నివాస్ న్యూస్ సినిమా



శివానీ హాట్ ఇన్ బ్లాక్